**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:207 | ఆదివారం ఫిబ్రవరి 22, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

## కేవలం మెరిట్ లిస్టే: సీఎం రేవంత్‌రెడ్డి



- మెరిట్‌కే ప్రాధాన్యత: కాంగ్రెస్‌లో గ్రూపుల వారీగా ఎటువంటి 'లిస్టులు' ఉండవని, కేవలం పనితీరు ఆధారంగా రూపొందించే 'మెరిట్ లిస్టు' ప్రకారమే పదవులు వస్తాయని స్పష్టం చేశారు.
- స్వేచ్ఛా వాతావరణం: పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని, విమర్శించినంత మాత్రాన వేధించే సంస్కృతి కాంగ్రెస్‌లో లేదని తెలిపారు.
- నేతల త్యాగాలు: నెహ్రూ కుటుంబం చేసిన ఆస్తుల త్యాగం, ప్రాణత్యాగాలను గుర్తుచేశారు. ప్రజల కోసం రాహుల్ గాంధీ, గతంలో వైఎస్సార్ చేసిన పాదయాత్రల స్ఫూర్తిని వివరించారు.
- పదవుల పంపిణీ: పార్టీ కోసం కష్టపడిన వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టికెట్లతో పాటు 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని, కష్టపడే కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.

మిగతాది 2లో

## ఐదేళ్లలో చొరబాటుదారులను దేశం నుంచి తరిమేస్తాం: అమిత్ షా



ఇంటర్నెట్ డెస్క్: నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా..

వివరాలు 2 లో..

## లడ్డూ కల్తీ వ్యవహారంలో చట్టపరంగా చర్యలు: మంత్రి అనిత



నక్కపల్లి: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం, ప్రసాదం.. చాలా సెంటిమెంట్‌తో కూడినవని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత అన్నారు.

వివరాలు 2 లో..

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం



- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

:కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

మిగతాది 2లో

## పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం



- పాతవస్తువులు ఇస్తే నిత్యావసర వస్తువులు ఇస్తున్నాం
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం
- వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి

పల్నాడు, గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్దులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి.

2లో..

## ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు



మేడ్చల్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డితోపాటు పెద్ద ఎత్తున ఈటల నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయన్ను ఇంట్లోనే నిర్బంధించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిమీద దాడి నేపథ్యంలో ఆయన్ని పరామర్శించేందుకు ఈటల రాజేందర్ కామారెడ్డి బయల్దేరారు. ఈ క్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈటలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఈటల తీవ్రంగా ఖండించారు. గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు
పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి
పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి



మిగతాది 2లో

## తెలంగాణలో ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు



హైదరాబాద్: తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది.

2 లో

## భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేకే నాటకాలు ఆడుతున్నారు: మంత్రి మండిపల్లి



అమరావతి: శ్రీశైలం లడ్డూలోనూ కల్తీ నెయ్యి సరఫరా చేసి భక్తుల విశ్వాసాన్ని వైకాపా హొమ్ముచేసిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.

2 లో

# ఐఆర్‌డీఎస్ ఒక జాతీయ అవసరం!




భారతదేశ అభివృద్ధి ప్రణాళికలు ఎంత విశాలంగా, సమగ్రంగా రూపొందించినా అవి క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. కేంద్రం, రాష్ట్రాలు వేల కోట్ల రూపాయలతో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాలు కాగితాలపై అద్భుతంగా కనిపిస్తున్నా గ్రామాల్లో వాస్తవ పరిస్థితుల్లో ఆశించిన మార్పును తీసుకురాలేక పోతున్నాయి. ప్రభుత్వ పథకాలు గ్రామాలకు చేరుతున్నాయి గానీ, వాటి అమలు, పర్యవేక్షణ, మూల్యాంకనం, ప్రజలకు కలిగే ప్రత్యక్ష ప్రయోజనం విషయంలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. దీనికి మూలకారణం గ్రామీణాభివృద్ధికి అంకితమైన ప్రత్యేక పరిపాలనా సేవ లేకపోవడమే. దేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా ఐఏఎస్ అధికారులకు లేదా ఇతర కేంద్ర, రాష్ట్ర సేవల అధికారులకు అదనపు బాధ్యతలుగా అప్పగిస్తున్నారు. ఒక అధికారికి రెవెన్యూ, అభివృద్ధి, ఎన్నికలు, శాంతిభద్రతలు వంటి అనేక బాధ్యతలుండగా, గ్రామీణాభివృద్ధి మరో అదనపు అంశంగా మారుతోంది. ఫలితంగా ఇది తాత్కాలిక పరిపాలనా బాధ్యతగా మిగులుతోంది. గ్రామీణాభివృద్ధి అనేది అత్యంత సున్నిత, విస్తృతమైన ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడిన రంగం. దీనికి ప్రత్యేక శిక్షణ, దీర్ఘకాలిక దృష్టి, క్షేత్రస్థాయి అనుభవం, స్థానిక అవసరాలపై లోతైన అవగాహన కలిగిన అధికారుల సేవలు అత్యవసరం. 1993లో అమలులోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ భారతదేశ ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయి. దీంతో పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక స్వయంపాలనా సంస్థలుగా గుర్తించి, గ్రామీణ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ హోదా కల్పించారు. ఈ సవరణలో భాగంగా 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలు గ్రామ పంచాయతీలకు బదలాయించి విధులు, నిధులు, సిబ్బంది వికేంద్రీకరణను అమలు చేయాల్సి ఉంది. అయితే ఈ సవరణ అమలై మూడు దశాబ్దాలు గడిచినా అనుకున్న లక్ష్యం సిద్ధించలేదు. చాలా రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ సంస్థలు పేరుకే స్వయంపాలనా సంస్థలుగా మిగిలిపోయాయి. విధులు అప్పగించకపోవడం, నిధులపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ కొనసాగడం, సిబ్బంది ఇతర శాఖలకు లోబడి ఉండడం వంటి కారణాల వల్ల పంచాయతీలు స్వతంత్రంగా పనిచేయలేకపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారతీయ గ్రామీణ అభివృద్ధి సర్వీస్ (ఐఆర్‌డీఎస్) ఏర్పాటు చేయడం ద్వారా 73వ రాజ్యాంగ సవరణ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఈ అధికారులు ప్రత్యేకంగా గ్రామీణాభివృద్ధి కోసం శిక్షణ పొందినవారుగా, పంచాయతీ, మండల, జిల్లా స్థాయిల్లో పనిచేస్తూ విధులు, నిధులు, సిబ్బంది వికేంద్రీకరణను సమర్థవంతంగా అమలు చేయగలరు. స్థానిక ప్రజల అవసరాలు, సమస్యలు, వనరులు గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం ఐఆర్‌డీఎస్ ద్వారా సాధ్యమవుతుంది. గ్రామీణాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ఉపాధి, కార్యక్రమాల సమన్వయం, మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, మూల్యాంకనం వంటి వాటిని ఐఆర్‌డీఎస్ ద్వారా బాధ్యతాయుతంగా అమలుచేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం విభిన్న శాఖల మధ్య చీలిపోయిన బాధ్యతలు ఐఆర్‌డీఎస్ ద్వారా ఒకే వ్యవస్థలోకి రావడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు స్పష్టత లభిస్తుంది. వికసిత భారత్ వంటి జాతీయ లక్ష్యాలు, వీబీజీరామ్‌జీ వంటి గ్రామీణ ఉపాధి, ఆర్థిక స్వావలంబన పథకాలు విజయవంతం కావాలన్నా కూడా ఈ ఐఆర్‌డీఎస్ వ్యవస్థ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న నిరుద్యోగం, నగరాల వైపు యువత వలసలు, వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాల ఆదాయ అస్థిరత, పథకాల అమలులో లోపాలు-- ఒక విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక పరిపాలనా సేవ లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఆర్థికంగా, పాలనాపరంగా బలపడాలంటే ఐఆర్‌డీఎస్ అత్యవసరం. అందువల్ల కేంద్ర ప్రభుత్వం దీనిని ఏర్పాటు చేసి 73వ రాజ్యాంగ సవరణలో ఊహించిన విధంగా పంచాయతీరాజ్‌కు ప్రాణం పోయాల్సి ఉంటుంది.

# పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు.

ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరువుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతాంగం టెక్నాలజీని అందిపుచ్చుకుంటోంది. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించానని వివరించారు. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం అని అన్నారు. కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. దిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న దిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా

# రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని మంత్రి కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణలో ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది. జాయింట్ సెక్రటరీ, కేంద్ర జౌళిశాఖకి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి నిన్న లేఖ రాశారు. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. కేంద్ర ప్రభుత్వం, సీసీఐ నిర్ణయంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

# భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేకే నాటకాలు ఆడుతున్నారు: మంత్రి మండిపల్లి

మొదటిపేజీ తరువాయి

విజయ డెయిరీని కాదని రాజేష్ కార్పొరేషన్ ద్వారా కల్తీనెయ్యి సరఫరా చేయడం పాపమన్నారు. బ్రహ్మోత్సవాల్లో అలజడి సృష్టించేందుకు కుట్రలు పన్నిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేకే ఆ పార్టీ నేతలు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. దేవాలయాల పవిత్రతను కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసంతో చెలగాటమాడిన వైకాపాకు ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు.

# లడ్డూ కల్తీ వ్యవహారంలో చట్టపరంగా చర్యలు: మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి

అలాంటి స్వామివారిని అడ్డుపెట్టుకొని వైకాపా నేతలు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైకాపా నాయకులకు దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేదన్నారు. రాజకీయాలు చేసేందుకు దేవుడిని వాడుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నక్కపల్లి పరిధిలోని ఉపమాకలో మంత్రి మీడియాతో మాట్లాడారు. "లడ్డూలో కల్తీ జరిగిందని నివేదికలో స్పష్టమైంది. ఈ విషయాన్ని వైవీ సుబ్బారెడ్డి కూడా అంగీకరించారు. లడ్డూల కల్తీ వ్యవహారంలో రూ.240 కోట్ల అవినీతి జరిగింది. బాబాయ్ హత్య, కోడి కత్తి వ్యవహారాల్లోనూ ఈ విధంగానే రాజకీయాలు చేశారు. చెప్పులు వేసుకుని దేవుడి చిత్రపటాలు తీసుకొని అసెంబ్లీలోకి వచ్చారు. చెప్పులు వేసుకొని వచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తామన్నారు. మేము వీడియోలు కూడా రిలీజ్ చేశాం. నిరూపించాం.

# కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

మొదటిపేజీ తరువాయి

అనంతగిరి: కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

" మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు.

నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచన చెప్పి.. అందర్నీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ పెరిగింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం



మొదటిపేజీ తరువాయి

అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బ్జడెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఐదేళ్లలో చొరబాటుదారులను దేశం నుంచి తరిమేస్తాం: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. "చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ (ఘష్ట్రబశ్రీ +ఘఅస్త్రఱ) చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు" అని అమిత్ షా (ూఎష్ ా్త్రఘుష్త్ర) ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ (జశీఅస్త్రతీవం) విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.

# విద్యా విహారంగా కాకతీయ వన విహార్‌ను సందర్శించిన అల్టిట్యూడ్ విద్యార్థులు

**●విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత వివరించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 (జనసముద్రం)





ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు కాకతీయ వన విహార్ ను విద్యా విహారంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అటవుల ప్రాముఖ్యత, అటవీ సంపద ప్రయోజనాలు, సంరక్షణ అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.సుమారు 89 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కాకతీయ వన విహార్‌లో అనేక రకాల ఔషధ మొక్కలు, విభిన్న జాతుల చెట్లు మరియు విశాలమైన లోటస్ పాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి మధ్యలో విద్యార్థులు సంచరిస్తూ వృక్షజాలం, పక్షిజాలం, జీవ వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు వారికి ప్రత్యేక ఆనందాన్ని కలిగించాయి.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అటవులు భూమికి ఊపిరితిత్తుల వంటివని, అవి ఆక్సిజన్‌ను విడుదల చేసి కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గిస్తాయని వివరించారు. అటవులు వర్షపాతం సమతుల్యతకు దోహదపడటమే కాకుండా భూక్షయాన్ని అరికట్టి నేల సారాన్ని కాపాడుతాయని తెలిపారు. అడవులు తగ్గిపోవడం వల్ల వన్యప్రాణులు తమ నివాసాలను కోల్పోయి గ్రామాల వైపు వస్తున్నాయని, కనుమరుగవుతున్న జంతు జాతులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం ద్వారా అటవులను కాపాడాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అటవుల వల్ల వర్షాలు, ఔషధ సంపద, కలప, పండ్లు, తేనె వంటి అనేక సహజ వనరులు లభిస్తాయని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మరింతగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రకృతి పరిరక్షణపై చైతన్యం పొందారు. అటవుల ప్రాధాన్యం గాలి కాలుష్య నియంత్రణ, వర్షపాతం సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ, భూక్షయం నివారణ, వన్యప్రాణుల రక్షణ వంటి అంశాల్లో కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి,ఉపాధ్యాయులు మమత, స్వప్న, కావ్య, కవిత, అనుష తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితికి ఎన్నికైన భాష బోయిన సంతోష్, వుట్కూరి ప్రణీత్ గౌడ్

**●నాలుగో మహాసభల్లో ఎల్కతుర్తి మండలానికి విప్లవ ఘనత**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 (జనసముద్రం)



(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు నిజామాబాద్లో ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభల్లో ఎల్కతుర్తి మండలానికి చెందిన యువ విద్యార్థి ఉద్యమ నాయకులు భాష బోయిన సంతోష్ మరియు వుట్కూరి ప్రణీత్ గౌడ్ రెండోసారి రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నిక కావడం మండలానికి, జిల్లా విద్యార్థి ఉద్యమానికి గర్వకారణంగా నిలిచింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన భాష బోయిన సంతోష్ గత కొన్నేళ్లుగా విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్నారు. మండల కమిటీ సభ్యునిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర స్థాయికి ఎదగడం ఆయన అంకితభావానికి నిదర్శనం.హాస్టల్ సమస్యలు, ఫీజు బకాయిలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలపై నిరంతర పోరాటాలు నిర్వహించారు. విద్య హక్కు రాజ్యాంగబద్ధమైన హక్కు అనే అవగాహనతో విద్యార్థుల గొంతుకగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర స్థాయిలో రెండోసారి ఎన్నిక కావడం విశేషం.ఆయన తండ్రి భాష బోయిన వీరప్ప తాడిత, పీడిత వర్గాల సమ సమాజ స్థాపన కోసం పోరాడుతూ అమరుడైన ఉద్యమకారుడు. ఆ ఉద్యమ వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని సంతోష్ విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ సందర్భంగా వుట్కూరి ప్రణీత్ గౌడ్ ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన వుట్కూరి ప్రణీత్ గౌడ్ గత 12 సంవత్సరాలుగా విద్యార్థి ఉద్యమంలో సక్రియంగా పాల్గొంటూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగారు. విద్యార్థి హక్కులు, సమాన విద్యావకాశాలు, సామాజిక న్యాయం కోసం నిర్వహించిన పోరాటాలు విశేష గుర్తింపు పొందాయి.ప్రస్తుతం ఆయన ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన తండ్రి వుట్కూరి రాములు ఉద్యమకారుడిగా,(సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మరియు రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా పనిచేస్తుండటం కుటుంబ ఉద్యమ పూర్వాపరాలను తెలియజేస్తుంది.ఎల్కతుర్తి మండలానికి గర్వకారణం,విప్లవ స్ఫూర్తికి నాందిఎల్కతుర్తి మండలానికి చెందిన ఇద్దరు యువ నాయకులు రాష్ట్ర సమితిలో రెండోసారి ఎన్నిక కావడం యువతలో సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుండి విప్లవ భావజాలంతో ఎదుగుతున్న విద్యార్థి ఉద్యమానికి గుర్తింపు.విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలపై, సామాజిక అసమానతలను పెంపొందించే శక్తులపై మరింత దృఢంగా పోరాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభావవంతమైన ఉద్యమాలు చేపట్టాలని మహాసభలు పిలుపునిచ్చాయి.వీరి నాయకత్వంలో విద్యార్థి ఉద్యమం మరింత బలపడాలని, సమాన విద్యా హక్కు సాధన దిశగా పోరాట పంథా కొనసాగాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయాలి.

**●గాంధీజీ స్ఫూర్తితో యువకులు ముందుకు సాగాలి.**

**●మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**

మహేశ్వరం, ఫిబ్రవరి 21, జనసముద్రం న్యూస్:



గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం దిలావర్ గూడ గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సభావత్ మంజుల చత్రు నాయక్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయులను స్మరించుకోవాలని అన్నారు. మన దేశానికి స్వాతంత్రం రాకపోతే మన బతుకుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉండేదని అన్నారు. అహింస మార్గాన్ని విడనాడాలని గాంధీ చూపిన బాటలో పయనించాలని చెప్పారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు ఉండాలని కొందరు ప్రతిదానికి రాజకీయ స్వార్థంతో చూస్తున్నారని ఆమె మండిపడ్డారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీజీ పేరు మీద ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి యువకులు రెండేసి బుక్కుల చొప్పున డొనేషన్ గా అందివ్వాలని ఆమె యువకులకు సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. మహాత్మ గాంధీ విగ్రహా దాతలను నరసింహ, బుచ్చయ్య, శ్రీశైలం లను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, నాయకులు హనుమగల్ల చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, గుత్తి పాండు, ప్రభాకర్, ఉపసర్పంచ్ స్వామి, సర్పంచ్ బండారు లింగం, దయాల శీను, గ్రామ నాయకులు శేఖర్, యాదయ్య, కుమార్, యువకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# హిందూ ద్వేషంతో, తన స్థాయికి మించిన ప్రసంగాలతో హిందువులలోద్వేషాలు పెంచి చీలికలు తేకండి

**●చిన్న జీయర్ స్వామీజీ వారికి రామావఝుల విజ్ఞప్తి.**

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.




జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారు భారతదేశంలో నాలుగు దిక్కులలోచతురామ్నాయపీఠాలను ఏర్పాటు చేశారు. ఈప్రతిష్టతో భారత సనాతన సాంప్రదాయాల గౌరవ ప్రతిష్టలు హిమాలయ శిఖరాలవలె అత్యున్నత స్థాయికి చేరుకున్న విషయం జగద్వితమే, పుష్కర శతాబ్దాలపైగా కోట్లాదిమంది భారతీయులు, విదేశాలలో నివసిస్తున్న కోట్లాది మంది హైందవ సనాతన సాంప్రదాయ వాదులు చతురామ్నాయ పీఠాలైన శృంగేరి, ద్వారక, బదరీనాథ్, పూరి, దివ్య క్షేత్రాలను దర్శిస్తూ జగద్గురు ఆదిశంకరాచార్య స్వామివారిని నేటికీ స్మరిచుకుంటూ జగద్గురుఆదిశంకరా చార్యస్వామివారికి తమ భక్తి ప్రపత్తులను ప్రకటిస్తూనేఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం జగద్గురు శంకరాచార్య స్వామి వారినిగుర్తిస్తూ అధికారి కంగాగౌరవిస్తున్న పూజ్య జగద్గురుశంకరాచార్య స్వామి వారిపై చిన్న జీయర్ స్వామి అసత్య ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ పేర్కొన్నారు.
కోట్లాదిమందిచే ఆరాధించబడుతూ భారత సనాతన సాంప్రదాయాలకు విలువలను పెంచుతూ భారతీయ సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తం చేస్తున్న జగద్గురువులపై అబాండాలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్న చిన్న జీయర్ స్వామికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవ పురస్కారాన్ని ఉపసంహరించాలని ప్రజలు కోరుతున్నట్లు రామావఝుల తెలిపారు
స్వాతంత్ర్య పూర్వము ఈస్ట్ ఇండియా కంపెనీ భారతీయులలో చీలికలు తెచ్చి తమ పబ్బం గడుపు కున్నట్లుగా చిన్న జీయర్ తన విష ప్రచారాలతో హిందువులలో చీలికలు తెచ్చే ప్రమాదం కనిపిస్తోందని, ఈ విషయంలో ప్రభుత్వాలు, హిందూ సంస్థలు ప్రత్యేక చొరవ తీసుకొని చిన్న జీయర్ ప్రసంగాలు భవిష్యత్తులో పునరావృతంకాకుండా తగు చర్యలు తీసుకోవాలని హిందూ సమాజం కోరుతున్నట్లు రామావఝులతెలిపారు.

# ఆశా వర్కర్ల సమస్యలు స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...





**పరిష్కారానికి హామీ...**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మణుగూరు మండలంలోని శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశా వర్కర్లతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. శివలింగాపురం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీ హెచ్ సీ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడుతూ, వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ ,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా ,సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , పోలమూరి రాజు, సామ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ గణేశ్ రెడ్డి పాతూరి వెంకన్న ,రామ్ రెడ్డి ,జీవి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్ ,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు ,హరికృష్ణ, జగన్ ,నిరుడు రాంబాబు, జీవరత్నం ,ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్పంచులకు రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సంపూర్ణం





**●గ్రామాలలో పారదర్శకతతో మంచి పాలన అందిస్తాము**

**●వల్భాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ పొన్నగంటి శ్వేతా శ్రీనివాస్ మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో పారదర్శకతతో కూడిన సమర్థవంతమైన పాలన అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డీవో) మేన శ్రీను సూచించినట్లు తెలిపారు.జిల్లాలోని సర్పంచులకు నిర్వహించిన రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం హసన్పర్తిలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు.
పంచాయతీరాజ్ చట్టం పరిధిలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ పన్నుల వసూళ్లు నూరుశాతం జరగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని ఆచరణలో పెట్టి రాబోయే ఐదేళ్లలో గ్రామాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరు శ్రీధర్ రావు అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌తో రైతులకు తీవ్ర ఇబ్బందులు

**●రైతులు యాప్ ఎలా ఉపయోగించాలో తెలియక తిప్పలు**

**●ఓటీపీలు పంపి సబ్మిట్ చేసే సరికి నిల్వలు సున్నా**

**●నిమిషాల వ్యవధిలోనే యూరియా నిల్వలు ఖాళీ అవుతున్నాయి**

**●జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు**

ఎల్కతుర్తి పిబ్రవారి 21 (జనసముద్రం)



ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు విమర్శించారు. యూరియా బుకింగ్ కోసం యాప్ ద్వారా సమయం కేటాయిస్తున్నప్పటికీఆ సమయంలో ఓటీపీలు పంపి సబ్మిట్ చేసే సరికి నిల్వలు 'సున్నా'గా చూపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిమిషాల వ్యవధిలోనే యూరియా నిల్వలు ఖాళీ అవుతున్నాయని, దీంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు.రైతులు సెల్‌ఫోన్ పట్టుకుని యాప్ ఎలా ఉపయోగించాలో తెలియక దిక్కులు చూస్తున్నారని చెప్పారు. గత ఖరీఫ్ సీజన్‌లో కూడా యూరియా కోసం నానా అవస్థలు పడ్డారని, ఇప్పుడు యాప్ విధానం ప్రవేశపెట్టినా రబీ సీజన్‌లో కూడా పరిస్థితి మారలేదని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది రైతులకు స్మార్ట్‌ఫోన్లు లేవని, ఉన్నవారిలో చాలామందికి యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులు మరింత పెరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్య రైతులు ఈ విధానంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.
అందువల్ల రైతులకు సరిపడా యూరియా నిల్వలను పీఏసీఎస్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచి, యాప్ విధానాన్ని సులభతరం చేయాలని, రైతుల ఇబ్బందులను తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఊట్కూరి రాములు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కి చెందిన అశోక్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి అందచేసిన ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కి చెందిన అశోక్



కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరి అయినవి అని గాంధీ తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పిఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని. పిఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు,మంత్రిప్రగడ సత్యనారాయణ, అష్రాఫ్, మున్నా, గుడ్ల శ్రీనివాస్, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించిన యం.ఎల్ .ఏ పాయం

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలం లో వివిధ ప్రయివేటు ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా శనివారం జగ్గారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు సూచనలు పాటిస్తూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలన్నారు. బిల్లుల విషయంలో జాప్యం లేకుండా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో మళ్ళీ నాలుగు వేల ఇళ్లు నియోజకవర్గం వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాది అని ఈ సందర్భంగా బరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్



నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, మాదినేని రాంబాబు, సుబ్బారావు, సోడే వెంకటేశ్వర్లు, బాలిన మల్లేష్, తెల్లం వీరభద్రం, వేముల విజయ్, తాటి రాంబాబు, బండారు వెంకటేశ్వర్లు, నూకల సంపత్, కంబాల వెంకన్న, ఆవుల వెంకన్న, పర్శబోయిన సోమలింగం, సోడే నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ బుద్ధ ధర్మ ప్రచార సమితి రాష్ట్ర యాత్ర

**●ఎల్కతుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 (జనసముద్రం):**

మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రారంభమైన బుద్ధ ధర్మ ప్రచార సమితి రాష్ట్ర యాత్ర హనుమకొండ జిల్లాలో ఘనంగా కొనసాగుతోంది. శనివారం యాత్ర బృందం ఎల్కతుర్తి మండలానికి చేరుకోగా స్థానికులు హర్షాతిరేకంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని యాత్ర బృందం సందర్శించి ఘనంగా నివాళులర్పించింది. విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ఆశయాలనుస్మరించుకున్నారు. అనంతరం అంబేద్కర్ ప్రాంగణాన్ని పరిశీలించిన నాయకులు అక్కడి స్వచ్ఛత, అభివృద్ధి పనులను అభినందిస్తూ ప్రాంగణం సక్రమంగా నిర్వహించబడుతున్న తీరు





ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగింది. బుద్ధ ధర్మ ప్రచార సమితి నాయకులు హాజాము సౌరబ్, కేశవ, సోమకుమార్, జోడమజి రాహుల్, సుమన్ భాయ్, రేణుకుంట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక బౌద్ధ సంఘ సభ్యులు, అంబేద్కర్ అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ బౌద్ధ ధర్మంలోని సమానత్వం, మానవతా విలువలు సమాజానికి మార్గదర్శకాలు అని తెలిపారు. అలాగే డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, విద్య, సంఘటిత శక్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బుద్ధ ధర్మ ప్రచారం చేసి యువతలో చైతన్యం కల్పించడమే తమ యాత్ర ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.కార్యక్రమం అనంతరం బుద్ధ వందనాలతో ముగిసింది.

# మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జమ్మికుంట విద్యార్థికి అవార్డు



**●అవని నుండి అంతరిక్షం వరకు అంతా సైన్స్ మయం**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 ఫిబ్రవరి**

జమ్మికుంట మండలంలో శనివారం రోజున మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 12 ఉన్నత పాఠశాలల విద్యార్థులు టెస్టుకు హాజరయ్యారు. ఈ సెన్స్ టాలెంట్ టెస్టులో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థి మిడిదొడ్డి సాయి క్రిష్ణ రెండవ స్థానంలో విజేతగా నిలిచి జిల్లా స్థాయి కి ఎంపిక కావడం మూలంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అంటే మూఢ విశ్వాసాలను తొలగించి ఆధునిక టెక్నాలజీ, సాంకేతిక నైపుణ్యాల వైపు వెళ్లడమే సైన్స్ యొక్క ప్రధాన



ఉద్దేశ్యం అని విద్యార్థులకు సూచించారు. తదనంతరం జమ్మికుంట మండలం ఫిజిక్స్ ఫోరం అధ్యక్షులు ఎం.స్వామి మాట్లాడుతూ అవని నుండి అంతరిక్షం దాకా అంతా సైన్స్ తో ముడిపడి ఉందని, సైన్స్ అంటేనే కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణలు చేయడం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సామాజిక రుగ్మతలను రూపుమాపుతూ సైన్స్ సబ్జెక్టులో విద్యార్థులందరూ రాణించాలని కోరారు.సైంటిస్టుల జీవితగాథలను పఠిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని జీవితం లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండలం ఫిజిక్స్ ఫోరం టీచర్లు సంతోష్ కుమార్, యం. స్రవంతి మేడం సూచించారు. విజేత యం. సాయి క్రిష్ణ రెండవ స్థానంలో నిలవడంతో జమ్మికుంట (టౌన్) ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# బిజిగిరి ఉన్నత పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశం

**●పిటిఎం సమావేశానికి హాజరైన జమ్మికుంట తహసిల్దార్**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 ఫిబ్రవరి**

జమ్మికుంట మండలంలోని బిజిగిరి ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ప్రధానోపాధ్యాయులు యం. హేమలత అధ్యక్షతన పేరెంట్ టీచర్స్ సమావేశం జరిగింది. ఇట్టి (పి.టి.యం) పేరెంట్ టీచర్స్ సమావేశానికి స్థానిక జమ్మికుంట మండల తహసిల్దార్ (యం.ఆర్.ఓ) ప్రత్యేకంగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మార్చి నెలలో ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల నిమిత్తం విద్యార్థినీ, విద్యార్థులు





చదువులపై శ్రద్ధ కనబరచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.తప్పనిసరిగా స్పెషల్ క్లాసులు నిర్వహించాలని టీచర్లను కోరారు. విద్యార్థులందరూ ప్రత్యేక క్లాస్ లకు హాజరు కావాలని ఉపాధ్యాయులతో మమేకమై చదువు పట్ల శ్రద్ధ కనబరచాలని కోరారు. తదనంతరం బిజిగిరి ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ స్కూల్) ను కూడా పర్యటనలో భాగంగా సందర్శించి విద్యార్థులకు కుర్చీలు (ఫర్నిచర్) బహుకరించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారిణి మంథెన హేమలత మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచి, వార్డు సభ్యులు హాజరై విజయవంతం చేశారు.

# సంఘ సభ్యుని కుమార్తె వివాహానికి పది10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం.





**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు సంఘ సభ్యులు తమ కుమార్తెల వివాహాలు జరుపుకుంటున్న సమయంలో కన్యాదాతకు పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం దశాబ్ద కాలంగా ఆనవాయితీగా వస్తోంది. ఫిబ్రవరి 21వ నిమిషములకు భద్రాచలం పద్మశాలి సత్రంలో జరిగిన పురోహితులు ప్రతాపురం. శ్రీనివాసాచార్యుల కుమార్తె శ్రీశ్రీ చి శ్రీశ్రీ భువన చంద్రిక వివాహం ,, చి,, కిరణ్ కుమార్ తో జరిగింది ఈ సందర్భంగా బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝల. రవికుమార్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం కన్యాదాత శ్రీనివాసాచార్యులకు కళ్యాణ మండపం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతా పురం. నరసింహాచార్యులు, సౌ మిత్రి. శేషాచార్యులు, బాదంబరి. కృష్ణ శర్మ, బి. రామాచార్యులు, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# మంత్రి పొంగులేటి చొరవతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు...

**●కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సొంత ఇంటి కల సహకారం.**

**●అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు.**

**●ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, గ్రామపంచాయతీ రైతు వేదిక వద్ద మండల ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐటీడీఏ ద్వారా 293 మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేద వారి సొంత ఇంటి కలను




సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కనకయ్య అన్నారు.పేద ప్రజలందరికి ఉచిత విద్యుత్,ఫ్రి బస్,ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు,సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. టేకులపల్లి మండలంలో ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగకూడదు అనే ఉద్దేశంతో రాంపురం,కిష్టారం,మొక్కంపాడు తదితర గ్రామాలలో బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అనీ తెలిపారు.గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి ఎమి చేయలేదు అని,ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు,ఒక్క ఇళ్ళు కట్టించలేదు,అని ప్రతిపక్ష తెరాస పార్టీని ఎద్దేవ చేశారు.మరల ఏప్రియల్ నెలలో మంత్రి పొంగులేటి నాయకత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం,అని హామీ ఇచ్చారు. టేకులపల్లి మండలంలో రొళ్ళపాడు,తడికలపుడి ప్రాంతాలను ప్రజా విహర ప్రాంతాలుగా మర్చేందుకు ప్రతి ఫాధనలు పంపడం జరిగిందని తెలిపారు.ప్రజలకు మంచి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలి అని కోరారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,టేకులపల్లి మండల పార్టీ అధ్యక్షులు భుక్యా దేవా నాయక్,స్థానిక సర్పంచ్ పూల్ బంతి రవి నాయక్,ఆత్మకమిటి చైర్మెన్ మంగిలాల్ నాయక్,పలు గ్రామాల సర్పంచులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# శ్రీశ్రీశ్రీ శివ రామాశీజనేయ స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట శివరామాశీజనేయస్వామి అశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి

**జనసముద్రం న్యూస్ / మహేశ్వరం ప్రతినిధి:**

మహేశ్వరం మండల వరిధిలోని దుబ్బచర్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ శివరామాంనేయస్వామి దేవస్థానములో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమనకు సర్పంచ్ ఏరువ లిల్లీమెరి స్లీవారెడ్డి కలిసి ముఖ్యఅతిధిగా హాజరైన డిప్యూటి ఫ్లోర్ లీడర్, మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితాంద్రారెడ్డికి వేద



పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నబితారెడ్డికి ప్రసాదాలు శాలువ జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ దుబ్బచర్ల గ్రామంలో ఆహ్లాద కర వాతావరణంలో శ్రీశ్రీశ్రీ శివరామాయినేయ స్వామి దేవస్థానము నిర్మాణం బాగుందని ప్రజలందరూ భక్తి భావం దైవచింతన కలిగి ఉండాలని భక్తి మార్గం అంటే భగవంతునిపై అచంచలమైన ప్రేమ శరణాగతితో కూడిన అధ్యాత్మిక ప్రయాణమన్నారు. శివరామాంజనేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గంపై ఉండాలని స్వామి ఆశీస్సులతో



ఇక్కడి ప్రజలు పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో, అయురారోగ్యలతో చూడాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు దేవాలయ నిర్మాణ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎ.రాంరెడ్డి, ఎంనవీన్, .అంబయ్యయాదవ్, కె.చంద్రయ్య ముదిరాజ్.బి.లింగం, ఎ.రాజునాయక్.డి.శ్రీను. హెచ్.చంద్రయ్య దుబ్బచర్ల ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామపెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ ని పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు

**●కాంగ్రెస్ పార్టీ లీడర్ అనిల్ కుమార్ కు అండగా నిలిచిన మైనంపల్లి హనుమంతరావు**

**●ముస్లిం మైనార్టీలకు ద్విచక్ర వాహనాలు పంపిణీ**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21**

ఈరోజు గౌతమ్ నగర్ 182 డివిజన్లో మైనంపల్లి హనుమంత రావు పర్యటించడం జరిగింది. దయానంద్ నగర్ లో నివాసం ఉంటున్నటువంటి కాంగ్రెస్ పార్టీ లీడర్ అనిల్ కుమార్ కి గత కొద్దిరోజుల నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నటువంటి అనిల్ ని పరామర్శించి అతని హాస్పిటల్ ఖర్చు సహాయం చేస్తానని చెప్పడం జరిగింది... ముస్లిం మైనార్టీలకు ద్విచక్ర వాహనాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మన ప్రభుత్వం



చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మైనంపల్లి హనుమంత రావు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

# యూరియా కోసం రైతులు రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు బాధాకరం

- ●యూరియా యాప్‌తో రైతులకు అగ్ని పరీక్ష
- ●బీజేపీ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు చదిరం రాకేష్

ఎల్కతుర్తి న్యూస్ ఫిబ్రవరి 21 (జనసముద్రం)



మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ..యూరియా సరఫరాలో పారదర్శకత పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు వరంగా కాక భారంగా మారిందని బీజేపీ మండల ఎస్సీ మోర్చ అధ్యక్షుడు చదిరం రాకేష్ తీవ్రంగా మండిపడ్డారు కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, యాప్ అమలులో ఉన్న లోపాలను దాచిపెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేస్తున్నప్పటికీ సరఫరా ఆలస్యమవుతోందని, కొందరు రైతులు పలుమార్లు రైతు వేదికల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు యాప్ ప్రచారం గట్టిగా చేస్తున్నారు కానీ రైతులకు యూరియా మాత్రం దొరకడం లేదు అని విమర్శించారు గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు సర్వర్ డౌన్ అవడం ఓటీపీ రాకపోవడం వంటి కారణాలతో రైతులు రోజులు తరబడి తిరుగుతున్నారని ఆరోపించారు పంటల కీలక దశలో యూరియా కోసం రైతులు రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. పంటలేమో ఎండిపోతున్నాయి యాప్ మాత్రం తిరుగుతోంది మండలంలోని ఒక చిన్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ మూడుసార్లు యాప్ లో నమోదు చేశాం ప్రతి సారి ఏదో లోపం చూపిస్తోంది పంటకు ఇప్పుడే ఎరువు అవసరం ఆలస్యం అయితే నష్టం మాది అని వాపోయాడు మరో వృద్ధ రైతు మాట్లాడుతూ మాకు స్మార్ట్‌ఫోన్ లేదు పిల్లలపై ఆధారపడాల్సి వస్తోంది యాప్ లేకుండా యూరియా ఇవ్వమంటే ఇవ్వడం లేదు" అని తెలిపారు బీజేపీ మండల ఎస్సీ మోర్చ చదిరం రాకేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మరియు చిన్న రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నేలమీద పరిస్థితులు తెలుసుకోకుండా డిజిటల్ గణాంకాలతో మాయచేస్తోందని ఆరోపించారు కొరత లేదంటే క్యూలు ఎందుకు రాష్ట్రంలో యూరియా కొరత లేదని చెబుతున్నారు అయితే రైతు వేదికల వద్ద కనిపిస్తున్న క్యూలు ఏంటి సర్వర్ సమస్యలే అయితే వెంటనే పరిష్కారం ఎందుకు చూపడం లేదు అని ప్రశ్నించారు బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలనే పేరుతో రైతులపై అదనపు భారం మోపడం సరికాదని యాప్‌లో లోపాలు సరిచేసే వరకు యాఫ్ లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# అంసాన్ పల్లిలో పకృతి వ్యవసాయ గురించి రైతులకు అవగాహన....






మెదక్ జిల్లా, ప్రతినిధి ,ఎర్ర. పురుషోత్తం, ఫిబ్రవరి21( జన సముద్రం న్యూస్):-

కొల్చారం మండలం అంసన్ పల్లి గ్రామపంచాయతీ నందు రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి శనివారం అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ రైతులు మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాల్గొనడం జరిగింది అలాగే ఎనగండ్ల రైతు వేదిక నందు రైతులకు ఆత్మ సౌజన్యంతో"రైతుల సామర్థ్య వికాసం, నైపుణ్య అభివృద్ధి మరియు మద్దతు సేవలు" శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకలవ్య, ఫౌండేషన్ మెదక్ రీజనల్ ఆఫీసర్ చంద్రశేఖర్, కౌడిపల్లి డివిజన్ ఏడిఏ పుణ్యవతి, ఎనగండ్ల క్లస్టర్ ఏవో ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి -- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:




గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు 17-02-2026 నుండి 21-02-2026 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారు. సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు మరియు బాధ్యతలను సముచితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, బడ్జెట్ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సామాజికాభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, శుద్ధి త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు .కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బస్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి పరీక్షలు కొనసాగించాలి....





- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.....

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి21( జన సముద్రం న్యూస్):-

జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్న పత్రాలు తీసుకుపోయే సమయంలో జాగ్రత్తలు వహించి పరీక్ష కేంద్రానికి చేరవేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సమయంలో ప్రతి విద్యార్థిని తనిఖీ నిర్వహించిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి పంపించాలని తెలిపారు.

ప్రతి పరీక్ష పరీక్షకు సమయం ఎక్కువగా ఉన్నందున మరుసటి రోజు వచ్చే పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతధం,

- ●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 21, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

# కళ్యాణం కమనీయం...

- అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి ఉత్సవాలు...
- బోనాలు శివసత్తుల పోతురాజుల ఆటపాటలతో మారుమోగిన రాంపూర్...

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 21( జన సముద్రం న్యూస్):-

కళ్యాణం కమనీయం పెద్దమ్మతల్లి 4వ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం మండలం రాంపూర్ శనివారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కల్యాణోత్సవంతో పాటు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజు సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం తో పాటు భక్తులు నమ్మినవారికి కోరికలనుచ్చి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు జరిపారు. అంతకుముందు సర్పంచ్ సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల రాంపూర్ గ్రామం పాడి పంటతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలో పండగ వాతావరణం జరగడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి తో పాటు దేవుని దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు వందలదిమంది భక్తులతో బోనాల ఊరేగింపు కమనీయంగా మారింది .. డబ్బులతో ఆటపాటలతో డీజే సౌండ్ బాక్సులు ముందు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య. ఉప సర్పంచ్ శ్రీశైలం ఆకుల రాజు కోడిచనం ప్రశాంత్ ముదిరాజ్ రవి ముదిరాజ్ కృష్ణ గంగరాజు బాలరాజు, ఆంజనేయులు , మంగమ్మ , మంద సోమశేఖర్, నర్సింలు తోపాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ జన్మదిన శుభాకాంక్షలు!

21 ఫిబ్రవరి జనసముద్రం సికింద్రాబాద్ న్యూస్




శ్రీధర్ గారు ఆధ్వర్యంలో డిపో మరిన్ని విజయాలు అందుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుందాం. ఈ సందర్భంగా డిపో సిబ్బంది మరియు కార్మికులు కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది

ఈ వేడుకకు సంబంధించిన ఆర్టీసీ కార్మికులు పూలమాలలతో కేకు కట్ చేయించాడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు, మహమ్మద్ అలీ, ఏ ఎమ్ ఎఫ్ గోవింద్, సుద్దాల సురేష్, మహమ్మద్ రషీద్, ఎన్ శీను, కంట్రోలర్ మల్లయ్య, సజావుద్దీన్, ఇతరులు

# మురుగునీటి నిలువల దుర్వాసతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాజీ కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22



కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ శనివారం రోజున సఫ్దర్ నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను తమ దృష్టికి తీసుకురాటంతో గతంలో మేము జలమండలి జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. మురుగునీటి నిల్వలు, దుర్వాసన, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వంటి సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పనులు నాణ్యత ప్రమాణాలతో కొనసాగాలని, ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తానని మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షానవాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్-ఉపాసన

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చాలా నెలల తర్వాత ఒకే ఫ్రేమ్‌లో మెరిశారు. అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా బన్నీ ఏర్పాటు చేసిన ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్ ఉపాసన దంపతులు సందడి చేశారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ - నయనికలతో బన్నీ - చెర్రీ కలిసి దిగిన ఓ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ 'మెగా - అల్లు' కలయిక అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.అల్లువారబ్బాయి శిరీష్ మరికొన్ని రోజుల్లో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేయసి నయనికతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికే అల్లు ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైపోయింది. ఇటీవల అల్లు సోదరులు దుబాయ్ లో గ్రాండ్ గా పార్టీ నిర్వహించారు. హైదరాబాద్ లోని అల్లు వారి నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తమ్ముడు వివాహం సందర్భంగా అల్లు అర్జున్ తాజాగా ఓ ప్రైవేట్ పార్టీ ఏర్పాటు చేయగా.. దానికి రామ్ చరణ్ హాజరవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. మరికొన్ని రోజుల్లో అల్లు శిరీష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న నేపథ్యంలో, అల్లు అర్జున్ తన ఫామ్ హౌస్ లో శుక్రవారం రాత్రి గ్రాండ్ ప్రీవెడ్డింగ్ పార్టీ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఇండస్ట్రీలోని అత్యంత సన్నిహితులు ఈ పార్టీకి అటెండ్ అయ్యారని తెలుస్తోంది. ఈ వేడుకకు రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్, రామ్ చరణ్ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడమే కాకుండా, కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ - నయనికలతో అల్లు అర్జున్ - స్నేహా రెడ్డి, రామ్ చరణ్ - ఉపాసన దంపతులు కలిసి ఫోటో దిగారు. ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో అల్లు - మెగా ఫ్యామిలీ మెంబెర్స్ బ్లాక్ డ్రెస్సుల్లో మెరిశారు. దీక్షలో ఉన్న చరణ్.. చెప్పులు లేకుండా సింపుల్ గా నిలబడి ఉన్నారు. మిగతా వారు మాత్రం మోడరన్ డ్రెస్సుల్లో కనిపిస్తున్నారు. ఈ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. చాలా కాలం తర్వాత బన్నీ - చెర్రీ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో



అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'మెగా' ఉ 'అల్లు' కుటుంబాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. గత కొంతకాలంగా ఈ రెండు కుటుంబాల మధ్య దూరం పెరిగిందని, ముఖ్యంగా రామ్ చరణ్ - అల్లు అర్జున్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి. అయితే సందర్భం వచ్చినప్పుడల్లా ఇరు వర్గాలు ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ వస్తున్నారు. అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ కి మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైంది. ఇటీవల చరణ్ - ఉపాసన దంపతులకు కవలలు పుడితే, వారికి బన్నీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడు బన్నీ ఏర్పాటు చేసిన పార్టీలో చెర్రీ - ఉపాసనలు సందడి చేశారు.

## ఆ పరిస్థితులే ఇప్పుడు సహాయపడ్డాయి

గతేదాది 'ఆంఖోన్ కీ గుస్తాఖియాన్' చిత్రంతో తొలిసారి తెరపై మెరిసింది సంజయ్ కపూర్ కుమార్తె, కథానాయిక శనయా కపూర్. దీని కన్నా ముందు ధర్మ ప్రొడక్షన్స్ రూపొందించిన 'బేధడక్'తో వెండితెరపై అడుగుపెట్టాల్సిన ఆమె.. కొన్ని కారణాలతో తన తొలి చిత్రం వాయిదా పడింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శనయా.. మొదటి ప్రాజెక్టు ఆగిపోవడం గురించి మాట్లాడుతూ.. అది తనపై ఎలాంటి ప్రభావం చూపలేదని అంటోంది. "ప్రతిదీ ఒక కారణం వల్లే జరుగుతుంది. ఇప్పుడు నేను వెనక్కి తిరిగి చూసుకుంటే ఆ అనుభవం నాకు సంతోషంగా ఉంది. ఆ పరిస్థితులే ఈ రోజు నన్ను నటిగా తీర్చిదిద్దుకోవడంలో సహాయపడ్డాయి. సినిమా వాయిదా పడటం, కొన్ని ప్రాజెక్టులు చిత్రీకరణ పూర్తయ్యి.. విడుదల కాకపోవడం లాంటి అంశాలు నాకెన్నో విషయాల్ని నేర్పాయి. మా నాన్న ఎప్పుడూ పరిస్థితుల కన్నా నా కళపై దృష్టి పెట్టమని ప్రోత్సహించేవారు. కెమెరా ముందు నటించే అవకాశం రాకపోతే.. ఒక సన్నివేశాన్ని ఎంచుకొని ప్రేక్షకుల ముందు ప్రదర్శించాలని చెప్పేవారు. కొన్ని విషయాలు నియంత్రణకు మించినవని, వాటి గురించి బాధపడటంలో అర్థం లేదని సలహా ఇచ్చారు. ఆయన సలహాలే పాటిస్తున్నా"అని చెప్పుకొచ్చింది శనయా.






## ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కాయదు లోహార్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. ఇక ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ విషయాన్ని పరిశీలిస్తే.. నైజాం థియేట్రికల్ రైట్స్ 4 కోట్ల రూపాయలు, సీడెడ్ థియేట్రికల్ రైట్స్ 1.25 కోట్ల రూపాయలు, ఆంధ్రా థియేట్రికల్ రైట్స్ 5 కోట్ల రూపాయలు చొప్పున తెలుగు రాష్ట్రాల్లో 10.25 కోట్ల రూపాయల బిజినెస్ చేసింది ఫంకీ. కర్ణాటక ం రెస్టాఫ్ ఇండియా థియేట్రికల్ రైట్స్ 75 లక్షల రూపాయలు, ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్‌ను మోక్షా మూవీస్ 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. దాంతో వరల్డ్ వైడ్‌గా ఫంకీ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ 13 కోట్ల రూపాయల మేర చేసింది. విశ్వక్‌సేన్ మూవీ లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 14 కోట్ల రూపాయల షేర్, 28 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

## రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా

తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. "కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు" అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆగిపోవాలని ఆమె స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టే భావించాలి.




## ప్రేమలో పడాలనిపించింది!



అందరూ తనను యాక్షన్ కథానాయకుడిగానే చూసినా... తనకి ప్రేమకథలన్నా ఎంతో ఇష్టమన్నారు అగ్ర కథానాయకుడు ప్రభాస్. ఇటీవల విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా చూసినప్పుడు ప్రేమలో పడాలనిపించిందని చెప్పారు. సంతోష్ శోభన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఆ చిత్రబృందంతో కలిసి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు ప్రభాస్. ఈ సందర్భంగా పలు ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించారు. ప్రేమకథల్లో తనకి 'గీతాంజలి' సినిమా అంటే ఎంతో ఇష్టమని, తరచూ చూస్తుంటానని చెప్పారు. 'గీతాంజలి', 'ఏమాయ చేసావె' సినిమాలు చూసినప్పుడు ప్రేమలో పడాలనిపించినట్టే, 'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడూ అదే అనుభూతి కలిగిందని చెప్పారు ప్రభాస్. తన ఆహారపు అలవాట్లు, ఇతర రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టడం గురించి ఈ ఇంటర్వ్యూలో చర్చకొచ్చింది. సంతోశ్ శోభన్ అడిగిన ఓ ప్రశ్నకు ప్రభాస్ స్పందిస్తూ... 'ఆదిపురుష్' సినిమా సెట్‌లో జరిగిన ఓ ఆసక్తికరమైన సంఘటన గురించి చెప్పుకొచ్చారు. "ముంబయిలో చిత్రీకరణ జరుగుతున్నప్పుడు చెన్నై వంటకాల్ని తెప్పిస్తానని చెప్పా. సెట్‌లో అందరూ స్థానికంగానే తమిళ వంటకాల్ని తయారు చేయించి తెప్పిస్తున్నానేమో అనుకున్నారు. నేను చెన్నైలోనే తయారు చేయించి, ఫ్లైట్‌లో ఆహారాన్ని తెప్పిస్తున్నట్టు తెలుసుకుని అందరూ ఆశ్చర్యంగా చూశార"ని చెప్పారు ప్రభాస్.

## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రియ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.



## అక్షయ్ భూత్‌బంగ్లాలో.. మిథిల



గ్లామర్‌కు నటనను జోడించి ఆకట్టుకునే హీరోయిన్ మిథిలా పాల్కర్. విష్వక్ సేన్ సరసన 'ఓరి దేవుడా' చిత్రం అనంతరం.. మూడేళ్ల విరామం తర్వాత ఆమె తెలుగులో నటిస్తున్న సిరీస్ 'సూపర్ సుబ్బు'. సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన ఈ సిరీస్‌తో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే తెలుగు ప్రేక్షకుల్ని పలకరించనుంది. తాజాగా ఆమె.. తాను నటించిన 'భూత్ బంగ్లా'లో నటించినట్లు వెల్లడించారు బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్. ఈ సినిమా ప్రచారపర్వంలో భాగంగా అక్షయ్‌కి సంబంధించిన ఓ షోలో పాల్గొంది మిథిల. ఈ సందర్భంగా ఈ సినిమాలో ఆమె పాత్రను పరిచయం చేస్తూ అక్షయ్.. "మిథిల సోషల్ మీడియా ద్వారా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, ఇప్పుడు ఎన్నో చిత్రాలలో నటిస్తోంది. త్వరలో ఆమె నాకు బాగా తెలిసిన ఓ నటుడితో కలిసి నటించబోతుంది. అతనెవరో కాదు.. నేనే"అంటూ ప్రేక్షకులలో నవ్వులు పూయిస్తూ ఈ విషయాన్ని పంచుకున్నారు. అంతేకాదు ఆమె అద్భుతమైన నటి అని.. ఈ సినిమాలో తన సోదరి పాత్రలో కనిపించనుందని అన్నారు. దర్శకుడు ప్రియదర్శన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో ఇప్పటి వరకూ టబు, వామికా గబ్బి, రాజ్‌పాల్ యాదవ్ నటిస్తున్నట్లే ప్రకటించింది చిత్రబృందం.

# రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో.. "ఐసిడిఎస్ పిడి రమాదేవి చేతులు మీదుగా".. రథయాత్ర ప్రారంభోత్సవం..!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 21 జనసముద్రం న్యూస్**







కడప జిల్లాలో బాల్య వివాహ వ్యవస్థ ను నిర్మూలించాలనే సంకల్పంతో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ నుండి స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పథక సంచాలకులు రమాదేవి చేతులు మీదుగా బాల్య వివాహ ముక్త్ భారత్ రథయాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలలో బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అవగాహన పెరుగుతుందని తద్వారా బాల్యవివాహాలు అరికట్ట వచ్చని తెలియజేశారు. బాల్య వివాహాల వలన ఆడపిల్లకు మానసికంగాను శారీరకమైన సమస్యలు వలన జీవితం చిన్నాభిన్నమవుతుందన్నారు. బాలికల విద్య కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను బాగా చదివించి ప్రయోజకులను చేసి తర్వాతనే వివాహం చేయాలని వివరించారు. బాల్య వివాహాలు అరికట్టడానికి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ రథయాత్ర కొనసాగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి సి పి ఓ సుభాష్ యాదవ్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శోభారాణి వివిధ విభాగాల అధికారులు, రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, రెడ్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. కడప తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నారాయణ రెడ్డి తో ప్రచారం ప్రారంభించడం జరిగింది...

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష ఎన్, ఎస్, ఎస్ & ఎస్, ఏ, ఎస్, ఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ భాషా దినోత్సవం..!

**- చెత్త రహిత కళాశాల అనే కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి విద్యార్థుల చేత కళాశాలలో శుభ్రపరచడం జరిగినది..!**




**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 21 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు శాఖ యన్.ఎస్.ఎస్.మరియు ఎస్. ఎ.ఎస్. ఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ భాషా దినోత్సవం మరియు చెత్త రహిత కళాశాల అనే కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ముందుగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృ భాషా గొప్పతనం ఎంతో విలువైనదని తెలిపారు.

కళాశాల తెలుగు ఉపన్యాసకుడు దాసరి మోషే మాతృ భాష గొప్పతనం అందులో తెలుగు భాష ఇటాలియన్ అఫ్ ఈస్ట్ అని గొప్పగా చెప్పుకునే తెలుగు భాషను మనం అందరం కాపాడాలని తెలిపారు తరువాత జరిగిన ఆంధ్ర ప్రదేశ్ సర్వాంధ్ర స్వచ్ఛంద్రా కార్యక్రమం లో భాగంగా చెత్త రహిత కళాశాల గా మన కళాశాలను తీసుకు వచ్చేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు.

కళాశాల ఎస్. ఎ.ఎస్. ఏ కో ఆర్డినేటర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో మన కళాశాల పాల్గొని చెత్త రహిత కళాశాల గా తీర్చిదిద్దాలన్నారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ మన కళాశాల లోని విద్యార్థులు అమ్మ భాష పై మమకారం పెంచుకొని ఇతర భాషల్లో పరిజ్ఞానం సంపాదించాలన్నారు.కళాశాల ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ శ్రీ జీ.దయానందం మాట్లాడుతూ తెలుగు భాష గొప్పది చెప్పారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులచే స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించి కళాశాల లో మీ ఎక్కడా చెత్త లేకుండా శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..

# రచ్చమల్లపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవ కార్యక్రమం






**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 21;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని రచ్చమల్లపాడు గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈకార్యక్రమమానికిప్రధానోపాధ్యాయులు అరుణకుమారి అధ్యక్షతనజరిగినఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. భాషలు సంస్కృతిని, చరిత్రను పరిరక్షించే అత్యంత కీలకమైనసాధనాలు అని మాతృభాషను ప్రోత్సహించడం వల్ల భాషా వైవిధ్యం అభివృద్ధి చెందుతుందని, బహుభాషా విద్య ప్రోత్సాహించబడుతుందని, ప్రపంచవ్యాప్తంగా భిన్న సంస్కృతులపై అవగాహన పెరుగుతుందని, భిన్నత్వంలో ఏకత్వం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలు పెంపొందుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు భాషాపరమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దాతల సహాయంతో పేదల ఆకలి తీరుస్తున్న శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ

## అన్ని దానాల్లో మిన్న అన్నదాన కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఫిబ్రవరి 21;**



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద గత 19 నెలల నుండి దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఈరోజు దాతలగా 150 మందికి తెనాలి వాస్తవ్యులు సాధు రామారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు సాధు ప్రతాప్ ధర్మపత్ని వాసవి లక్ష్మి కుటుంబ సభ్యులు, మరో 150 మందికి ఒప్పిచర్ల వాస్తవ్యులు ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, పిన్నెల్లి నాగరాజు ధర్మపత్ని లక్ష్మీ కోటమ్మ శనివారం అన్నదాన కార్యక్రమానికి సహాయం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమాల్లో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, కోట వరలక్ష్మి, సముద్రాల పద్మ, చింతల శారద, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం నాగేపల్లి గేట్ బస్సును పునరిద్దించండి.

**-తీవ్ర ఇక్కట్లులలో ప్రయాణికులు ప్రజలు.**
**- ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న ఈ సర్వీస్ బస్సు.**
**- ఈ సర్వీస్ కు శ్రీ శక్తిపధకంను వర్తింపక పోవడం బాధాకరం.**
**- నాగేపల్లి గేట్ ప్రయాణికులకు ఓ జంక్షన్ పాయింట్.**
**- డియం, పొంతనలేని సమాదానాలుతో దాటివేత**




**కుందుర్పి, ఫిబ్రవరి 21,జనసముద్రం న్యూస్;**

కళ్యాణదుర్గంనాగేపల్లిగేట్ బస్సును పునరుద్దించాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, కర్ణాటక వాస పౌరులు కూడా ఆర్టీసీ డిఎంను కోరారు. గతంలో కళ్యాణ దుర్గం నుంచి కుందుర్పి మిదుగా నాగేపల్లి గేట్ కు పోర్ సింగెల్స్ బస్సు సర్వీసు వెళ్ళి వచ్చేది.అయితే ఈ సర్వీసును గతనెల రోజులు నుంచి కళ్యాణదుర్గం నుంచి నాగేపల్లి గేట్ ఆర్టీసీ పచ్చ బస్సు వెళ్లకుండా ఆ శాఖ అధికారులు సీగలపల్లి గ్రామంకే పరిమితం చేశారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.,ఇంతక మునుపు శీగలపల్లి గ్రామ స్టేజ్ దాటకా నాగేపల్లి గేట్ ఈసర్వీసు వచ్చేదని ప్రయాణికులు, ప్రజలు చర్చించుకోవడం కోసమెరుపు. దీంతో వివిధ గ్రామాల నుంచి నాగేపల్లి గేట్కి వెళ్లే ప్రయాణికులు ఈ సర్వీసెస్ను శీగలపల్లి నుంచి వెనుదిరిగగా తీవ్రెక్కట్లో ఎదుర్కొంటున్నారు. తద్వారా నాగేపల్లిగేట్ మిదనే హేమావతి, అమరావతి, వచ్చే సర్వీసు బస్సు తిరిగేలా శ్రీ శక్తి పథకం వర్తిస్తుంది. కానీ కళ్యాణదుర్గం సీగలపల్లి సర్వీస్ ఉదయం 5 గంటలకు వదిలి 7:30 కు శీగలపల్లికి పోయి వస్తుంది.ఈ సర్వీసు ను యాథాప్రకారం పునరుద్ధరణ చేయాలని డియంను మంధల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సర్వీస్కు శ్రీ శక్తి పథకం వర్తించకుండా రద్దుచేసి, కళ్యాణదుర్గం -నాగేపపల్లి గేట్ సర్వీస్ వర్తింప చేయకుండా శీగలపల్లికే కుదించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదని గోవిందప్ప, నాగరాజు,దురుగప్ప, ఈరన్న, కర్ణాటక ప్రయాణికులు, ఓవిలేకరి తో వాపోయారు.

ముఖ్యంగా నాగేపల్లి గేట్ ప్రయాణికులకు ఓ జంక్షన్ పాయింట్ గా నిలిచిందని చెప్పవచ్చు. అధికారులు ఈ సర్వీసును శీగలపల్లి నుంచి నాగేపల్లి గేటుకు కొనసాగించేలానడపకపోతేప్రజలకు ప్రయాణికులకు అసౌకర్యంగానెలకొందనిఆందోళన చెందుతున్నాను. ఈ సర్వీస్ ఎన్,.పి గేటు వేయకుండా ఆర్,టి,సి అధికారులు కుదించడంతగదు.. నాగేపల్లి గేటుకు ప్రతి గ్రామం నుంచి కర్ణాటక రాష్ట్రంలోని చెల్లకేర,పావుగడ ,నింగనపల్లి పరశురాంపురం, వ్యాపార సంబంధాలు మరియు వివాహ సంబంధ బంధుత్వాలు అధికంగా ఉండడంతో ప్రజలు ప్రయాణికులు నిత్యం వెళ్లి వస్తూ ఉంటారు. సాయంత్రం అదే బస్సు కళ్యాణదుర్గం కుందుర్పి నాగేపల్లి గేట్ 3:45 కు సమయానికి బయలుదేరి వెను తిరగాలి. అధికారులు పచ్చ బస్సులు అమరాపురం ,హేమావతి, నాగేపల్లి గేట్ బస్సులు వస్తాయి. వీటిలో శ్రీ శక్తి పథకం అమలు కావడం ఏమిటి, సీగలపల్లి కళ్యాణదుర్గం నాగేపల్లి గేటు కి వెళ్లకుండా శ్రీ శక్తి పథకం వర్తింప చేయకపోవడం ఏమిటని ప్రజలు ప్రయాణికులు సూటిగా డియం రామచంద్ర ను ప్రశ్నించారు. నాగేపల్లి ఆంధ్ర గ్రామం కాగా నాగే పల్లికి శీగలపల్లి సర్వీస్ పోయి రావాలి. లేనిపక్షంలో ఈ నెల 25న ప్రజలు జన సమీకరణ చేసి కుందుర్పి కెనరా బ్యాంకు వద్ద రోడ్డుపై శీగలపల్లి బస్ సర్వీసును అడ్డుకొని ఆందోళన లేవదీస్తామని హెచ్చరించారు ప్రజలు ప్రయాణికులు. అధికారులు ప్రజలకు సౌకర్యంగా వుండేలా బస్ సర్వీసులు ఏర్పాటు చేసేది చూశాం కానీ. ఆ శాఖ వారు శ్రీ శక్తి పథకం వల్ల ఈ సర్వీసును ఎన్,పీ గేటుకు వెళ్లకుండా సీగలపల్లికే నడిపిస్తున్నడం ఎంతవరకు సమంజసంమని ప్రయాణికులు ప్రశ్నించారు.

.ఈవిషయంపైన డిఎం తీరు సరిలేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అనోచాత నిర్ణయం,అసౌకర్యం కలిగించేలా వ్యవహరించిన ఆర్టీసీ అధికారులు కళ్యాణ దుర్గం నుంచి నాగేపల్లి గేటుకు సర్వీస్ కట్ చేసి సీగలపల్లికి ఆబస్సు కోత కోయడం తగదని ప్రయాణికులు మండిపడ్డారు. ప్రజలకా సౌకర్యమైన కళ్యాణ దుర్గం శీగలపల్లి సర్వీస్ నాగేపల్లి గేటుకు పునరుద్ధరణచేసేలా ఏ రాజకీయ పార్టీ నాయకులకు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం పట్ల ప్రజల ప్రయాణికులు అసంతృప్తితో ఆగ్రహంతో వున్నారు. గతంలో మండల సర్వసభ్య సమావేశాలలో ప్రజాప్రతినిధులు చెల్లకేరా, బెంగళూరు,పాత సర్వీస్ లును పునరుద్దించాలని పలుమార్లు సమావేశాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు చర్చించి తీర్మానాలు చేసిన, డిఎం ప్లజలుకు అనువైన బసు వేసేలా వ్యవహరించాల్సింది పోయి, ఆయన తీరు మారకపోవడం హాశాస్పదంగా ఉందని మండల ప్రజలు, అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం కళ్యాణ దుర్గం నుంచి శీగలపల్లి గ్రామానికి పరిమితమైన ఆర్టీసీ పచ్చ బస్సును కళ్యాణదుర్గం -నాగేపల్లి గేటుకు రెండు కిలోమీటర్లను ముందుకు కొనసాగించాలని ఆ సంస్థ ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ,ఆర్,యం,ను ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైన జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు అనువైన సౌకర్యం కళ్యాణదుర్గం నుంచి శీగలపల్లి వరకు నడుస్తున్న పాత సర్వీసును యాతా ప్రకారం కళ్యాణదుర్గం- నాగేపల్లి గేటుకు బస్సు పునర్దరణ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. డియంను ఈబస్సు సర్వీసుపై చరవాణిలో ఓవిలేకరి వివరణ కోరగా ఆటోలు వున్నాయని, ఈబస్సు ను కొనసాగిస్తే మహిళలు చార్జి చెల్లించాలని డియం పొంతనలేని సమాధానాలు తో దాటి వేసారు. మహిళలుకు శ్రీ శక్తిపధకంను వర్తింపుకై కుదించమని, మహిళలుచే ఇంటింటికీ వెళ్లి సంతకాలుతో వినతి పత్రం నాకు సమర్పించితే,నాగేపల్లికి పునరుద్ధరణ చేస్తామని చెప్పారు.

# జర్నలిజం రంగానికే వన్నే తెచ్చిన సీనియర్ జర్నలిస్ట్.

**- సినీయరు జర్నలిస్ట్ కోదండకు ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం.**
**- ఎమ్మార్పీఎస్ ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప.**
**- జర్నలిస్టు వృత్తికి వన్నెతెచ్చి సీనియర్ జర్నలిస్ట్ కోదండ.**
**- పాత్రికేయులకు ఆ జర్నలిస్ట్ ఆదర్శం.**
**- అంకితభావంతో పనిచేయడంతోనే గుర్తింపు, గౌరవం, సన్మానాలు సాధ్యం.**




**కుందుర్పి, ఫిబ్రవరి 21,జనసముద్రం న్యూస్ ;**

కుందుర్పి గ్రామ సీనియర్ జర్నలిస్ట్ ప్రతినిధిగా బి, కోదండరాములు విధి నిర్వహణలో జర్మలిజం రంగానికే వన్నేతెచ్చే విధముగా,నిజాయితీగా నిబద్ధతకు నిలువుటద్దంగా పాతికేళ్ళు పైచిలుకగా చేరవేసిన సేవలును ప్రశంసనీయమని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుల్లాయప్ప పేర్కొన్నారు.శనివారంమండల కేంద్రమైన కుందుర్పి గ్రామానికి చెందిన బి,కోదండ రాములు తొలత ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర, సూర్య, అక్షరం, స్టార్ ప్రభ,, విజయనేత్ర. మనం దిన పత్రికలలో పాతికేళు పై చిలుకగా అంకితభావంతో పనిచేసినారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన సందర్భంగా సినీయర్జర్నలిస్ట్.బి.కోదండరాములుకుకళ్యాణదుర్గం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘం ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప ఆధ్వర్యంలో శ్రీ అక్కమ్మ దేవాలయం ప్రక్కన ఓ గృహంలో జర్నలిస్ట్ కు పూలమాలవేసి దుశ్యాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

విధినిర్వహణలోనిబద్ధత నీజాయితీగా పనిచేయడాన్ని ఆ సినీయరు జర్నలిస్ట్ సేవలును గుర్తించి సన్మానం చేశామని తెలిపారు.

**ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.**

జర్నలిజం ఎర్నలిజం అవుతున్న తరుణంలో జర్నలిస్ట్ రంగానికే వన్నె తెచ్చే విధంగా సీనియర్ జర్నలిస్ట్ త్రికరణశుద్ధిగా పనిచేయడం చాలా గర్వంగా ఉందన్నారు. జర్నలిస్ట్ అనేవారు అంకితభావంతో నిత్యకృత్యంగా వృత్తినే దైవంగా భావించి పనిచేశారు. అలాంటి వారే ప్రజాదారణ పొందడం, ప్రజలలో సమాజంలో గుర్తింపు, గౌరవం లభించడం ప్రజాసంఘాలులో సన్మానాలు ,అందుకోవడానికి అర్హులన్నారు. ఆ కోవకు చెందిన వారే సీనియర్ జర్నలిస్ట్ కోదండ అన్నారు. ప్రజాహిత సమస్యల పరిష్కారం కోసం చీకటిలో ఉన్న అనేక సమస్యలను గుర్తించి పరిష్కారానికి వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులు అన్నారు. సమస్యల పైన సాధన కోసం అనేక వార్తా కథనాలు ద్వారా అధికారులకు పీఠంను యంత్రాంగంను కదిలించేలా పనిచేశారన్నారు. అంతేకాకుండా ఎలాంటి గౌరవేతనం లేకుండా నిస్వార్థంగా స్వచ్ఛందంగా నిరంతరం ప్రజాసేవే పరమావధిగా పని చేసిన సీనియర్ పాత్రికేయుడు కోదండ సేవలు భేష్ ని అభినందించారు. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమిస్తూ ,జర్నలిజ రంగంలో కత్తి మీద సామాలాంటివి వృత్తిలో నేడు రాణించడం చాలా కష్టతరంగా ఉందన్నారు. సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు ,ఆధ్యాత్మిక, పురాతన ఆలయాలు, చరిత్రను అదరకుండా బెదరకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలును మాలచడం చాలా గొప్ప విషయం అన్నారు.

ఎలాంటి మచ్చలేని నిష్కాకళంకుడైన సీనియర్ జర్నలిస్ట్ కోదండ సేవలు ప్రభుత్వం గుర్తించే ప్రోత్సహించాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కోదండ ఈ సందర్భంగా మాట్లాడుతూ.


నా సేవలును గుర్తించి ఘనంగా సన్మానించి నందుకు జర్నలిస్ట్ కోదండ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తనబాధ్యతజవాబుదారితనంమరింతపెరిగిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ వార్తలకే పరిమితం కాకుండా జర్నలిస్ట్ పరిశోధనాత్మకమైన వార్తలు మలచడమే తన నైజం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ మలిచే వార్తలకు అధికారులైన ప్రజాప్రతినిదులు అయిన పౌరులైన ఫిదా కావల్సిందేనని వివరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం సూర్య ఇంచార్జ్ ,సుధా మోహన్, ఆంధ్రప్రభ ఇన్చార్జ్, రామకోటి, పలువురు, పాత్రికేయులు కళ్యాణ్ దుర్గం పట్టణ, సూర్య విలేకరి , బోయ,రంగస్వామి, ఆంధ్రప్రభ విలేకరి, మంజునాథ, ఫోటోగ్రాఫర్ కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.


# పరిసరాల శుభ్రతే ప్రధానం

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 21 ద్వారకతిరుమల.**

పరిసరాల శుభ్రత ప్రధానమని ద్వారకాతిరుమల దేవస్థానం ఈవో యర్రం శెట్టి భద్రాజి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యంగా. అందులో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం ఆలయ ఈవో, అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ"నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈరోజు నుండి నా తోటి వారికి కూడా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై మరియు ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని, మన ఆంధ్రప్రదేశ్ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. స్వచ్ఛతపై ఈవో ఆలయ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.



అధికారులు, ఆలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆలయ ఈవో



వైఖానసాగమ పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పాఠశాల గురువు

**వైఖానసాగమ పాఠశాలలో స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి యర్రం శెట్టి ,భద్రాజి ఆదేశాలు మేరకు లక్ష్మీపురంలో దేవస్థానం వారి అనుబంధ విద్యాసంస్థ అయినటువంటి శ్రీ వెంకటేశ్వర వైఖానసాగమ పాఠశాలలో శనివారం విద్యార్థులందరికీ పరిసరాల పరిశుభ్రతగురించి తెలిపిస్వచ్ఛతపైపాఠశాల గురువులతో,పాఠశాలవిద్యార్థులకుప్రతిజ్ఞచేయించారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న వైసిపి -కొమరా వెంకట నరసయ్య








**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి21:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ , తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను ,హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాజకీయ వికృత క్రీడ ఆడుతోందని ఆ పార్టీ కచ్చితంగా బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరావెంకట నరసయ్య ఘాటుగా విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో, భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 కోట్ల పైబడి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ , కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ని కించపరుస్తూ ఆయన ఫోటోలతో చెప్పులేసుకుని రాష్ట్ర కౌన్సిల్లో రాజకీయ ప్రదర్శనకు దిగడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు ఒక నిదర్శనమని ఆయన అన్నారు. కాగా వెంకటేశ్వర స్వామి ఫోటోలు పెట్టుకుని చంద్రబాబు నాయుడు చెప్పులతో ప్రదర్శనకు దిగాడని వైసిపి నేత బొత్స సత్యనారాయణ తప్పుడు ఆరోపణలకు దిగడం ఆ పార్టీ నీతి లేని రాజకీయాలకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన విమర్శించారు. గతంలో ఏడుకొండలు లేవని ఉన్నవి రెండు కొండలు అంటూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు అసెంబ్లీలో చేసి ఆ తదుపరి తాను చేసిన తప్పు తెలుసుకొని లెంపులేసుకుని రెండు కొండలు కాదు తిరుమలలో ఉన్నవి ఏడుకొండల అంటూ జీవో జారీ చేయడం జరిగిందన్నారు. వెంకటేశ్వర స్వామి పై తప్పుడు ఆరోపణలు చేసిన వారు గాలిలో కలిసిపోయినారని వైఎస్ఆర్ పార్టీలో కూడా తప్పుడు ఆరోపణలు చేస్తున్న నాయకులతో పార్టీ ఆ పార్టీ కూడా గాలిలో కలిసిపోవడంఖాయమనివెంకటనరసయ్యఘాటుగావి మర్శించారు.
వైఎస్ఆర్ పార్టీలో బో త్స సత్యనారాయణ, అంబటి రాంబాబు కొడాలి నాని, వంటి మరో కొందరు నాయకులు రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు హిందువుల మనోభావాలను వెంకటేశ్వర స్వామి వారి కీర్తిని కించపరిచేలా మాట్లాడినందుకు తప్పుడు ప్రచారం చేసినందుకు రాష్ట్ర రాజకీయాల్లో కచ్చితంగా కనుమరుగైపోవడం ఖాయమని ఆయన అన్నారు. దేవుడు పై మాట్లాడిన బాగుపడిన దాఖలాలు లేవని వైయస్ జగన్ రెడ్డి తన తొత్తులతో తిరుమల లడ్డుపై తిరుమల పవిత్రత ను దెబ్బతీసే విధంగా ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ ఉన్నందుకు తప్పక శిక్ష పడడం ఖాయమని నరసయ్య అన్నారు. నిన్నటి దినం తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాలను సంప్రోక్షణ చేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ చేస్తున్న హిందూ వ్యతిరేక ప్రచారాన్ని ఈరోజు తిప్పుకొట్టడం జరుగుతుందని అన్నారు. శనివారంసిద్ధవటం మండలంలోని మాధవరం గ్రామంలో 1.12 కోట్లతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెంకట నరసయ్య రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ వెల్లటూరు శ్రీనివాసరాజు తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి సీనియర్ నాయకులు అబూబకర్ ఒంటిమిట్ట టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రమణ్యం, మోదుగుల నరసింహులు, కొత్త మాధవరం టిడిపి సీనియర్ నాయకులు గంజి సుబ్బరాయుడు, టిడిపి ఎన్నారై నాయకుడు చలపతి చంద్ర, సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, మాధవరం సర్పంచ్ జానకిరామయ్య మాధవ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ జాతర మహోత్సవాలు

**- వడ్డే పాల్యం గ్రామంలో ప్రజల ఆరాధ్య దైవంగా వెలసిన వీరాంజన్న.**
**- ఈనెల 21న నుంచి ప్రారంభమై 24 వరకు కొనసాగింపు.**





**కుందుర్పి, ఫిబ్రవరి,21,జనసముద్రం న్యూస్ :**
మండలపరిధిలోనిమలైనూరుగ్రామ పంచాయతీలోని వడ్డె పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ గుడిబండ ప్రత్యక్షవీరాంజనేయ స్వామి జాతర మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా వెరిజల్లుతున్న ఆ వీరాంజన్న స్వామి వారు జాతర మహోత్సవాలను ఈ నెల 21 నుంచి ప్రారంభమై 24 వరకు 4 రోజులపాటు జాతర మహోత్సవాలును నిర్వహిస్తారని ,పూజారి యజమానులు, నాగరాజు, వీరాంజనేయులు , ఆలయకమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పేర్కొన్నారు. మంగళవారం నాగరాజు, వీరాంజనేయ, ఆలయ కమిటీ సభ్యులు, ఈ జాతర ఆహ్వాన పత్రికలు ఆలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమం గురించి వారు తెలిపిన వివరాల మేరకు ఇలా. ఈనెల 21న ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కర్ణాటక రాష్ట్రంలోని పరశురాంపురం గ్రామంలో వేదవతి నది ఒడ్డున ఉదయం 11 గంటల సమయంలో తొలత గంగపూజ, మధ్యాహ్నం 12 గంటల వరకు అన్నసంతర్పణ, 4 గంటల నుంచి రాత్రి 9 వరకు పరశురాంపురం గ్రామ వేదవతి నది నుంచి ప్రధాన రహదారిలో నృత్యాలు ప్రదర్శనతో ఊరేగింపు నిర్వహిస్తారు. 22న ఉదయం ఉదయం 9 నుంచి 2 గంటల వరకు శ్రీ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామి రథోత్సవం చేపడుతారు. 23న ఉదయం 10:00 సాయంత్రం 6 గంటల వరకు వృషభ రాజులచే రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహిస్తారు. 24న సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ధ్వజ అవరోహణ కార్యక్రమం, లేదా ఉట్లమాను నిర్వహిస్తారు.
తద్వారావీరాంజనేయస్వామిజాతర మహోత్సవాలను తిలకించడానికి భక్తాదులు విరివిగా విచ్చేసి అందరూ స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ వారు ,పూజారి యజమానులు, ఆ గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. రాతిదూలం లాగుడు పోటీల నిర్వహణలో గెలపొందిన వారికి 8 బహుమతులనుఅందజేస్తున్నట్టు వారు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వృషభ రాజుల విజేతలకు ప్రథమ బహుమతి 50,000 వేలు, ద్వితీయ 40,000 వేలు, తృతీయ 30,000వేలు ,చతుర్ధ 20,,000 లు, 5వ, 15,000 లు, 6వ, 10,000 లు, 7వ, 8,000 వేలు, 8వ, 6,000 లు నగదును అందజేస్తారని వారు పేర్కొన్నారు. రాతి దూలం లాగుడు పోటీల్లో ఆసక్తి గల వృషభ రాజుల యజమానులు పాల్గొనేవారు ఈ క్రింది నంబర్లను సంప్రదించాలని నిర్వహకులు కోరారు. తద్వారా 900036 8604, 8105523770, 99 4918 85 30, 94 941755 40 చరవాణి నంబర్లను మరిన్ని వివరాలు కోసం సంప్రదించాలని కోరారు.

# సహకార సంఘ ఉద్యోగుల ధర్నా

## కొయ్యలగూడెం డిసిసిబి వద్ద ధర్నా నిర్వహిస్తున్న సహకార సంఘ ఉద్యోగులు.

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 21,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం గ్రామంలో సహకార సంఘ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కొరకు కొయ్యలగూడెం డిసిసి బ్రాంచ్ వద్ద ధర్నా శనివారం నిర్వహించారు, ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్ల బోయిన రాంబాబు మాట్లాడుతూ సొసైటీ ఉద్యోగులు సమ్మెబాట పట్టారనీ, ఏలూరు జిల్లాలో 122 సొసైటీలలో 415 మంది ఉద్యోగులు తమసమస్యలపరిష్కారంకోసంన్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యోగులు సమ్మెబాట పట్టారని తెలిపారు. ప్రభుత్వం సహకార సంఘ ఉద్యోగులుగా గుర్తించలేదని అన్నారు. పెన్షన్ గ్రా డ్యూటీ బీమా సౌకర్యం కల్పించాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే కలగజేసుకుని వారిని విధులకు హాజరయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ప్రజలకు అందుబాటులో సేవలు అందించాలని కోరారు
ఈకార్యక్రమంలోకేసత్యనారాయణ,రఘు, ఎర్రంశెట్టి సుబ్రమణ్యం, అడపా నాగేశ్వరరావు, రవి ప్రసాదు తదితరులు సహకార సంఘ ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**మైలవరం,ఫిబ్రవరి :21 జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి. అశోక్)**
స్థానిక డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పీ. రంగారావు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాతృభాష ప్రాముఖ్యతను, తెలుగు భాషా పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను గౌరవించాలని, తెలుగు భాషా గొప్పదనాన్ని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. భాష పరిరక్షణలో ఆదాన ప్రధానాలు కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. పరభాష వ్యామోహం ఉండవచ్చు కానీ, మితిమీరి ఉండకూడదు అన్నారు.
కార్యక్రమ నిర్వాహకులు మరియు తెలుగు శాఖ అధ్యక్షులు డా. మెండా దేవానంద్ కుమార్ మాట్లాడుతూ.. "భాష అనేది కేవలం భావ వ్యక్తీకరణకు సాధనం మాత్రమే కాదు, అది మన సంస్కృతికి



ప్రతిబింబం. మాతృభాషలో విద్యాభ్యాసం చేయడం వల్ల సృజనాత్మకత పెరుగుతుంది" అని వివరించారు. భాష మనుగడలోస్థల,కుల,వృత్తి,మాండలికాలుకీలకపాత్రపోషి స్తాయన్నారు. తెలుగు భాషా వైభవంపై విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మాతృభాషలోనే మాట్లాడతామని, తెలుగు సాహిత్యాన్ని గౌరవిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును చిదిమేస్తున్న 'కూల్ లిప్'పై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 21:**
జిల్లాలోయువతను,ముఖ్యంగా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని విస్తరిస్తున్న 'కూల్ లిప్' (Cool Lip) వంటి ప్రమాదకరమైన నికోటిన్ మాదకద్రవ్యాల కట్టడిపై జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ కఠిన ఆదేశాలు జారీ చేశారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 'కూల్ లిప్' అనేది కేవలం ఒక పొగాకు ఉత్పత్తే కాదని, అది యువతను బానిసలుగా మార్చే ఒక వ్యసనమని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నిర్మూలనకు పోలీసు యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యాసంస్థల్లో అవగాహన పాఠశాలలు, కళాశాలల్లో ఈ డ్రగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశించారు.


**ఈగిల్ క్లబ్స్ అప్రమత్తం:**
జిల్లాలోని 'ఈగిల్' క్లబ్ ప్రతినిధులను అప్రమత్తం చేస్తూ, గ్రామ మరియు వార్డు స్థాయిల్లో అనుమానాస్పద విక్రయాలపై నిఘా ఉంచాలని సూచించారు.

**కఠిన చర్యలు**
విద్యాసంస్థల పరిసరాల్లో ఇటువంటి మత్తు పదార్థాలను విక్రయించే పాన్ షాపులు, కిరాణా కొట్టులపైన నిరంతరం దాడులు నిర్వహించి, బాధ్యులపై కఠినమైన కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**తల్లిదండ్రులకు విన్నపం**
తమ పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ ఉండాలని, వారు తెలియక ఇటువంటి వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఎస్పీ కోరారు. ఎక్కడైనా 'కూల్ లిప్' విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# యల్.బి.ఆర్.సి.ఈ , ఐ క్యు ఏసి , ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ముగిసిన అధ్యాపక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం.





**మైలవరం ఫిబ్రవరి 21 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి. అశోక్)**
స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ( ఐక్యూఏసి ) వారి సంయుక్త ఆధ్వర్యంలో "ప్రభావవంతమైన బోధనా పద్ధతులు మరియు వినూత్న బోధనా వ్యూహాలు" అనే అంశంపై 5 రోజుల (ఫిబ్రవరి 16, 2026 నుండి ఫిబ్రవరి 20, 2026) ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ( ఎఫ్ డి పి ) ను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు , ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.పి. లోవరాజు , సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. వి. రామకృష్ణ ,కె. సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏఐ & డిఎస్ వక్తలు గా వ్యవహరించారు .నాలుగు రోజుల కార్యక్రమంలో వినూత్న బోధనా పద్ధతుల ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడం ,విద్యార్థుల అభ్యసన అనుభవాన్ని మెరుగుపరచడానికి, ఆధునిక పద్ధతులు, డిజిటల్ సాధనాలతోవిద్యార్థులకు ఎలా బోధించాలో, అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ( ఓ బి ఈ ) బ్లూమ్స్ టాక్సోనమీ, ఐ సి టి ఇంటిగ్రేషన్ & డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు , యాక్టివ్ మరియు ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ టెక్నిక్స్, ఎన్.బి.ఏ / ఎన్ ఏ ఏ సి ప్రమాణాలకు అనుగుణంగా మూల్యాంకన పద్ధతులుగురించి కళాశాల అధ్యాపకులకు వివరించారు.
చివరి రోజున కళాశాలలో నిర్మించిన ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్, ఇండస్ట్రీ ఇన్నోవేషన్ ల్యాబ్స్ ను సందర్శించారు .
ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా డా.కె.ఆర్.యల్.ప్రసాద్ , ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్, శ్రీ.ఎస్.ఇంద్రసేనా రెడ్డి, శ్రీ.కె.సుధాకర్ కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

# ఓఎస్సార్ పై శిక్షణ.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.21.**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు ఓన్ సోర్స్ రెవెన్యూపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీలలో స్వంత ఆదాయ వనరులను పెంచడం, పన్నుల వసూళ్లను మెరుగు పరచడం, ఆర్థిక స్వావలంబన సాధించడం వంటి అంశాలపై సమగ్రంగా ఆయన అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీవోలు వి.ఎలీషారావు, జి.అంజనాదేవి పాల్గొని పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై పలు సూచనలు చేశారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ డిజిటల్ అసిస్టెంట్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. గ్రామ పంచాయితీలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే పన్ను వసూళ్లు సమర్థవంతంగా జరగాలని ఎంపీడీవో ఇమ్రాన్ ఈ సందర్భంగా తెలిపారు. శిక్షణ ద్వారా గ్రామ స్థాయిలో ఆదాయ వనరుల పెంపుపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించబడినట్లు తెలియజేశారు.

# ఆసుపత్రిలో డయాలసిస్,ట్రోమాకేర్ సెంటర్ల ఏర్పాటుకు కృషి:ఎమ్మెల్యే రాము

- గుడివాడ అంతే బూతు అనే రోజుల నుండి... అభివృద్ధి వైపు పయనిస్తుంది: ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ...బూరి దాత అన్నే నరసింహారావు దంపతుల విగ్రహావిష్కరణ
- ఎమ్మెల్యే రాము,ఎంపీ బాలసౌరిలతో కలిసి విగ్రహాలను ఆవిష్కరించిన....కైకలూరు ఎమ్మెల్యే కామినేని
- ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో గుడివాడలో మరింత అభివృద్ధి జరగాలి: ఎమ్మెల్యే కామినేని
- ఆసుపత్రిలో రూ.1.85కోట్లతో సిటీ స్కాన్,రూ.76లక్షలతో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు:ఎంపీ బాలసౌరి
- ఆసుపత్రిలో డయాలసిస్,ట్రోమాకేర్ సెంటర్ల ఏర్పాటుకు కృషి:ఎమ్మెల్యే రాము
- ఆస్పత్రిలోని వసతులు పూర్తిస్థాయిలో ప్రజలకు
- అందించకపోవడంపై...అసంతృప్తిగా ఉంది:ఎమ్మెల్యే రాము



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.21.**

గుడివాడ అంటే బూతు అని అర్థం వచ్చే రోజుల నుండి... నేడు అభివృద్ధి వైపు పయనిస్తుండడం సంతోషకరమని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో గుడివాడలో మరింత అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

గుడివాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణానికి మూడు కోట్లు విరాళంగా అందించిన బూరి దాత అన్నే పుష్ప లీలావతి, నరసింహారావుదంపతులవిగ్రహావిష్కరణకార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి.

ఆస్పత్రి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నే దంపతుల విగ్రహాలను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములతో కలిసి కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సేవా తత్పరులు అన్నే దంపతులను నాయకులుపట్టణప్రముఖులుఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.... వైద్యం ఖరీదైన నేటి రోజుల్లో, ప్రజలకు వైద్య సేవలు చేరువ చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న కృషికి అన్నే దంపతులు లాంటి దాతలుస్వచ్ఛందంగాముందుకువచ్చి సహకరించడం అభినందనీయం అన్నారు. సమాజం నుండి మనకు వచ్చిన దాంట్లో, తిరిగి సమాజానికి ఏమిస్తున్నామో ఆలోచించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోప్రభుత్వంచేస్తున్నకృషిలోదాతలుముందుకువచ్చిసహకారంఅందించాలన్నారు.

**ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ....**

స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పదిమందికి ఉపయోగపడేలామంచిపనులుచేస్తున్ననరసింహారావు దంపతులు ఆదర్శప్రాయాలనీ కొనియాడారు. గుడివాడ ఆసుపత్రిలో రూ.1.86 కోట్లతో సిటీ స్కాన్, ఆస్పత్రి ప్రాంగణంలో రూ.76 లక్షలతో , హోమియో హాస్పిటల్ లో రూ.45 లక్షలతో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు.

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..**

మంత్రిగా ఉండగా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేసిన కామినేని శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. పదిమందికి మంచి జరగాలన్న లక్ష్యంతో మూడు కోట్ల విరాళాన్ని అందించిన అన్నే నరసింహారావు దంపతులు గొప్ప వ్యక్తులను కొనియాడారు. వీరిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి పనులు చేసేందుకు మరింత మంది ముందుకు రావాలన్నారు. గుడివాడ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్, ట్రోమా కేర్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

గుడివాడ ఆసుపత్రిలో ఎన్నో మెరుగైన వసతులు ఉన్న, పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువ కాకపోవడం బాధాకరమని, ఆస్పత్రిలో వైద్యులు సిబ్బంది పనితీరుపై అసంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే రాము సభా వేదికగా అసహనం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, హాస్పటల్ సూపర్డెంట్ ఇందిరా దేవి, గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రాగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు, అడుసు మిల్లి శ్రీనివాస్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో తడి చెత్త..పొడి చెత్త వ్యర్థాలను సేకరణ

- ప్రజలు సద్వినియోగం చేసుకొని..పరిసరాల పరిశుభ్రతకు సహకారం అందివ్వాలి..
- టిడిపి మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21**

..గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రత కు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు యనమల మదనమోహన్, మండల అభివృద్ధి అధికారి రెడ్డన్న లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర..స్వచాతాహీ కార్యక్రమాన్నిఅన్నమయ్యజిల్లాలక్కిరెడ్డిపల్లి మండలం గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద ఏర్పాటు చేశారు. మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్,ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు,టిడిపినాయకులుఉమాపతి రెడ్డి, మండల అధికారి రెడ్డన్న,అంగన్వాడీ సూపర్ వైజర్లు తో కలిసి మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో మండల అధికారులు, ఐసిడిసి సూపర్వైజర్లు, టిడిపి శ్రేణులు పరి శుభ్రత కార్యక్రమం తో పాటు ప్రతిజ్ఞ నిర్వహించారు.అనంతరం స్వచ్ఛ రథం ను ప్రారంభించి దానివల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ స్వచ్ఛ రథం గ్రామాలలో వెళ్లి తడి చెత్త పొడి చెత్త తదితర వ్యర్థాలను సేకరించి వాటి తగ్గట్టుగా ధరలు నిర్ణయించి సరుకులను ప్రజలకు అందజేస్తారన్నారు.

ఈసదవకాశాన్నిప్రజలుసద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రతి గ్రామీణ ప్రాంతం స్వచ్ఛగా ఉండాలని ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టిందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుల నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు యనమల మదనమోహన్ తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో అనంతపురం గ్రామ అధ్యక్షులు సహదేవ,సింగల్ విండో ప్రెసిడెంట్ దేవానంద రెడ్డి,పాపయ్య, రెడ్డప్ప రెడ్డి, చింతకుంటపల్లె బాబు, బిజెపి కృష్ణ,శంకర్, కిరణ్, రామాంజనేయులు, డీలర్ అన్వర్, మాక్సూద్,రిజ్వాన్, దేవానంద రెడ్డి, ముక్తార్ అహ్మద్, బోనాల ధన, ఆర్కే హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ అద్భుత అన్నదానం

## సీనియర్ టిడిపి నాయకులు పోలినేని శివ నాయుడు

**రైల్వేకోడూరు,జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 21**

ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు మరియు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యువ పారిశ్రామిక వ్యాపారవేత్త ముక్కా సాయి వికాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి వీర అభిమాని సీనియర్తెలుగుదేశంపార్టీనాయకులుఓబులవారిపల్లి మండలం కాకర్ల పల్లె వాస్తవ్యులు పోలినేని శివయ్య నాయుడు యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి పైన ఉన్న వీర అభిమానంతో కేక్ కటింగ్ చేసి చిన్నారుల మరియు వృద్ధుల మరియు దివ్యాంగుల మరియు వృద్ధ మహిళలు వృద్ద పురుషులు

ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు సీనియర్ టిడిపి నాయకులు పోలినేని శివయ్య నాయుడు అద్భుతమైన అన్నదాన కార్యక్రమం అన్న సంతర్పణం జరిపించారు

ఓబులవారిపల్లి మండలంలోని పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు ఓయో వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు ప్రత్యేక అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్నారు అన్నదాన కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలినేని శివయ్య నాయుడు వారి చేతులమీదుగా మిత్రులు కోటేశ్వర్ నాయుడు, వేమన నవీన్ , మాదుపూరి చందు, మాదుపూరి బాబి, ల తో కలిసి అందరికీ మొదటగా చిన్నారులకు కేకు తినిపించి దివ్యాంగులకు కేకు తినిపించి వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు కేకు తినిపించి అనంతరం అద్భుత అన్నదాన కార్యక్రమం పోలినేని శివయ్య నాయుడు మిత్రులతో కలిసి అందరికీ వడ్డించారు.

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టినరోజులకు మరియు పెళ్లిరోజులకు మరి ఇతర శుభకార్యాలకు అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు

9030068619,7382868619,9703105755, 8501005384,7893603901,9440883354





# కెజిబివి పాఠశాల తనిఖీ


**జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 21 .పుల్లల చెరువు.**

మండల కేంద్రమైన పుల్లల చేరువులోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఎంపిడివో మరియదాసు శనివారం తనిఖీ చేశారు.

10 వ తరగతి,జూనియర్ ఇంటర్ విద్యార్థినిలకు పబ్లిక్ పరీక్షల గురించి తగు జాగ్రత్తలు చేశారు. పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులతో నూరు శాతం ఫుతీర్ణత సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాశవాని, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అంకాలమ్మ గుడి ఆర్చి కి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించండి



**జనసముద్రం న్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 21;**

పల్నాడుజిల్లా మాచర్లనియోజకవర్గం కారంపూడి పట్టణంలోని అంకాలమ్మ గుడి ఆర్చి కి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రయాణికుల దాహార్తిని తీర్చే చలివేంద్రం ఏర్పాటు చేయాలని కారంపూడి పట్టణ ప్రజలు పంచాయతీ అధికారులకు మనవి చేస్తున్నారు. కావున వారి యొక్క మొర ఆలకించి ఆక్రమణలను తొలగించి, గతంలో ఏర్పాటు చేసిన ప్రదేశంలోనే చలివేంద్రం ఏర్పాటు చేసి వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీరుస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

# మసీద్ ను సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





**జగ్గయ్యపేట : జనసముద్రం ప్రతినిధి సురేష్**

మండంలోని గండ్రాయి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, సిసి రోడ్ల శంకుస్థాపనకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని మసీద్ లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి సందర్శించారు. మత పెద్దలు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ను ముస్లిం సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి కొన్ని సమస్యలు తీసుకొని రాగా, వాటిని ఒక్కొక్కటిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారందరికీ ఎంపీ, ఎమ్మెల్యే రంజాన్ శుభాకంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, ఏఎంసీ చైర్మన్ మల్లెల సీతమ్మ, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో –కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి లతో పాటు షేర్ మహహ్మద్ పేట ముస్లిం మత పెద్దలు,స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్ కి ప్రకాశం విద్యార్థి

## నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంపు కి ఎంపిక అయిన ప్రకాశం కళాశాల విద్యార్థి చంద్రశేఖర్.



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 21,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో కొయ్యలగూడెం గ్రామంలో, నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంపు కి తమ కళాశాల విద్యార్థి ఎంపిక అయినట్లు ప్రకాశం విద్యాసంస్థల కరస్పాండెంట్ బి జనార్ధన్ శనివారం పేర్కొన్నారు. బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గెల్లా చంద్రశేఖర్ కర్ణాటకలోని రాయచూర్ ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ ఎంపవర్మెంట్ స్పోర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటిగ్రేటెడ్ క్యాంప్ కి ఎంపిక అయ్యారన్నారు. రాష్ట్రం నుంచి ఎంపిక అయిన పలువురు విద్యార్థులలో తమ విద్యార్థి నన్నయ్య విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్ హనుమాన్ చౌదరి, కోఆర్డినేటర్ ఎం ప్రసాద్ విద్యార్థిని అభినందించారు.

# పుల్లల చెరువులో సాసా కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 పుల్లలచెరువు.**

మండల కేంద్రమైన పుల్లలచెరువులో సాసా కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో స్కూల్ పిల్లల చేత ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పీ హెచ్ సిలో సాస పోగ్రామ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాస్, డిప్యూటీ ఎంపీడీవో, ఏపీవో, ప్రభుత్వ వైద్య అధికారి, ఏఎన్ఎంలు, పీహెచ్ సి సిబ్బంది, ఎం ఆర్ సి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీస్, క్లాప్ మిత్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ కలప స్వాధీనం

## కొయ్యలగూడెం అటవీ శాఖ కార్యాలయంలో అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ కలప



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 21,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, రాజావరం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన కలపను స్వాధీనం చేసుకున్నట్లు కన్నాపురం ఫారెస్ట్ రేంజర్ భాను ప్రకాష్ శనివారం పేర్కొన్నారు. రాజవరం గ్రామ సమీపంలో రహస్య ప్రదేశంలో అక్రమ కలపను నిల్వ ఉంచారన్న సమాచారంతో సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేశామన్నారు.

ఈ నేపథ్యంలో సుమారు లక్ష రూపాయల విలువైన 20 టేకు దిమ్మలు గుర్తించి కన్నాపురం రేంజ్ కార్యాలయానికి తరలించమన్నారు. ఇందుకు సంబంధించిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 21,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం ,మంగపతి దేవి పేట గ్రామంలో, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దైవజనులు జి శ్యాం ప్రకాష్ అన్నారు. శనివారం మంగపతి దేవిపేట గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. బీసీ సామాజిక భవనం వద్ద డాక్టర్ చక్రవర్తి కళ్ళకు పరీక్షలు నిర్వహించి కళ్ళల్లో లోపాలున్న వారికి ఔషధాలు అందజేశారు. 200 మందికి పైగా రోగులకు కంటి పరీక్షల నిర్వహించి అందులో శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించామని వారికి సంస్థ తరపున వైద్య సేవలు అందిస్తామన్నారు. ఏఎన్ఎంలు,ఏంఎల్ హెచ్పి, ఆశా కార్యకర్తలు, గన్నమణి రత్నాజీ, మైనం శ్రీనివాస్, ఏ సూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# నేడు రాజానగరంలో జనసేన శ్రేణుల 'ఆత్మీయ సమావేశం'

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 21 / జనసముద్రం న్యూస్ :**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, పార్టీ బలోపేతం మరియు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నేడు సాయంత్రం 4 గంటలకు రాజానగరంలోని మాధవి ఫంక్షన్ హాల్లో భారీ ఆత్మీయ సమావేశం జరగనుంది. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 83 గ్రామాల నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొననున్నారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా జరుగుతున్న ఈ సమావేశానికి జనసేన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పిలుపునిచ్చారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఫిబ్రవరి,22,2026

## మానవత్వం అంటేనే మద్దిపాటి



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 21 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల మండలం సి హెచ్ .పోతేపల్లి గ్రామానికి చెందిన యర్రంశెట్టి యేసు జాన్సీరాణి దంపతులకు 10 రోజుల క్రితం బాబు జన్మించాడు బాబుకు ఊపిరి తిత్తులు లోపంతో ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో వైద్యం కోసం రాజమండ్రి రెయిన్బో హాస్పిటల్ కు తరలించారు.అక్కడి వైద్యులు వైద్యానికి సుమారు రూ. 7 లక్షల రూపాయలు ఖర్చవుతుందన్నారు. ఆ తల్లితండ్రులు దిక్కుతోచని స్థితిలో గ్రామ నాయకులకు విషయం తెలియచేశారు.నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3,02,729/- తక్షణం ఎల్ ఓ సి మంజూరు చేయించి బాధితులకు అందజేశారు.తక్షణం స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యే కు బాధితులు,గ్రామనాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వచ్ఛాంధ్రకు సహకరించాలి:ఎమ్మెల్యే మద్దిపాటి



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 21 ద్వారకా తిరుమల.**

స్వచ్ఛాంధ్రకు అందరూ సహకరించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.

నల్లజర్ల మండలం కృష్ణమ్మ గూడెం గ్రామంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే పాల్గొని స్వచ్ఛ రధాన్ని జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం మండలానికో స్వచ్ఛ రథం కేటాయించిందని తెలిపారు. వ్యర్థాల సేకరణ వేగవంతం చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాల ముందంజలో ఉంచాలని కోరారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛతమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 21 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శనివారం గుండుగొలను వాస్తవ్యులు పూడి శ్రీరామ్ కుటుంబ సభ్యులు రూ. 1,00,116/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు.

దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు దాతను అభినందించి విరాళం బ్రాండును అందజేశారు.



## చింతలపూడి-ఏరియా హాస్పిటల్‌లో స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ

### రోగులతో నేరుగా మాట్లాడిన,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి21**

చింతలపూడి పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నందు స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం. నిర్వహించి. ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను నేరుగా కలుసుకుని, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది స్పందన వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి విభాగంలో సమన్వయంతో పని చేయాలని సంబంధిత వైద్యశాఖ అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు.

## సీతానగరంలో 'మైత్రి హాస్పిటల్స్' ప్రారంభం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఫిబ్రవరి 21 /జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఆఫీస్ సమీపంలో మైత్రి మల్టీ స్పెషాలిటీ మరియు క్రిటికల్ కేర్ హాస్పిటల్ శనివారం ప్రారంభమైంది. ప్రముఖ వైద్యులు డాక్టర్ చలిచమ దుర్గాప్రసాద్, డాక్టర్ శశికళ ముఖ్య అతిథులుగా హాజరై ఈ ఆసుపత్రిని ప్రారంభించారు.

జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పి. రమేష్ ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రి ఏర్పాటైంది. 24 గంటల అత్యవసర సేవలతో పాటు జనరల్ మెడిసిన్, సర్జరీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిక్ మరియు గైనకాలజీ విభాగాల్లో నిపుణులైన డాక్టర్లు అందుబాటులో ఉంటారని, విష జ్వరాలు, పాముకాటు, పక్షవాతం, కిడ్నీ సమస్యలు, గ్యాస్ట్రిక్ మరియు దీర్ఘకాలిక వ్యాధులకు అత్యాధునిక సాంకేతికతతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించనున్నట్లు డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రోహిత్ కుమార్, చంద్రకాంత్, సతీష్, చాందిని, సామ్యూల్, టిడిపి నాయకులు పెందుర్తి అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరంలో విద్యుత్ కష్టాలకు చెక్ : ఎమ్మెల్యే బత్తుల



**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 21 / జనసముద్రం న్యూస్ :**

రాజానగరం నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పూర్తిగా నిర్మూలించి, 'జీరో కంప్లైంట్' లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఆయన విన్నపం మేరకు మంత్రి నారాయణ ప్రత్యేక 'రుడా' నిధులు మంజూరు చేశారని అన్నారు. గ్రామాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు, కొత్త తీగలు, మరియు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు నిధులు కేటాయింపులు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల సంభవించిన 'మెంథా' తుఫాను సమయంలో విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించిన ఏపీఈపీడీసీఎల్ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు.

## గన్నవరం అభివృద్ధే లక్ష్యం సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే యార్లగడ్డ











**జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 21**

గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చడమే తన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. బుద్దవరం గ్రామం లో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ లో పాల్గొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దశాబ్దకాలంగా గన్నవరం, బుద్దవరం, కేసరపల్లి ప్రాంతాల్లో ప్రజలను వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపానని తెలిపారు. ప్రత్యేక వాహనం ను కొనుగోలు చేసి, పేరుకుపోయిన చెత్తను గుంటూరు జిందాల్ ప్లాంట్‌కు తరలించడం ద్వారా ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యానికి అడ్డుకట్ట వేశామని వివరించారు. విజయవాడ రూరల్ మండల పరిధిలోని రామవరప్పాడు వంటి పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం వల్ల పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామవరప్పాడు పంచాయతీలో దాదాపు రూ. 4.5 కోట్లు దోచుకున్నారని, దీనిపై ఇప్పటికే అధికారులు నోటీసులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో రామవరప్పాడు తో పాటు మరో 8 గ్రామాలను విలీనం చేయాలని ముఖ్యమంత్రిని కోరానని, తెలిపారు. కృష్ణా యూనివర్సిటీకి నైనవరం లో స్థలం కేటాయింపు వేగవంతం చేయాలని అసెంబ్లీలో కోరినట్లు వెల్లడించారు. అలాగే సి డాక్ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానని, కేంద్ర ప్రభుత్వం రూ. 200 కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తే స్థానిక యువతకు ఐటీ ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, తన పదవీ కాలం ముగిసేలోపు నియోజకవర్గ దశ-దిశ మారుస్తానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, బుద్ధవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు బొప్పూడి ప్రవీణ్, బుద్ధవరం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాసరావు, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ నాయకులు కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, జొన్నలగడ్డ సుధాకర్, గొంది నరేంద్ర, బోడపాటి రవి, గొంది శివ, కారంపూడి సాంబశివరావు, మేడేపల్లి రమ, పాలడుగు నాని, కొమ్మురాజు సుధీర్, అన్నే హరికృష్ణ, షేక్ కరీముల్లా, కోసూరి వెంకటేష్, బేతాళ ఈశ్వర్, నక్క ఆదినారాయణ, తల్లిబోయిన అంకాలు, చోడవరపు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి లారీ దగ్ధం తప్పిన పెను ప్రమాదం

**(జనసముద్రం న్యూస్ ,) ఫిబ్రవరి 21 టేక్మాల్**

టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట ప్రధాన రహదారిపై శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కొల్చారం గ్రామానికి చెందిన (ఏడిటి) 9192గల లారి పశువుల మేత కొరకు టేక్మాల్ మండల పరదిలోని ఏల్లుపేట గ్రామ శివారులో పశువుల మేత 350 మోపులు నింపుకొని ప్రధాన రోడ్డుకు వెళ్తున్న సమయంలో ఎల్లుపేట రహదారి వద్ద లారీకి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, కర్రల సహాయంతో గడ్డిని లారీ నుంచి బయటకు తోసివేసి పెను ప్రమాదాన్ని తప్పించారు. మంటలు భారీగా చెలరేగాడంతో సుమారు కిలోమీటర్లు మేర గడ్డి మేపులు రోడ్డుకు ఇరువైపులా పడేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు లారి డ్రైవర్ నాగరాజు తెలిపారు.నల్లకుంట తాండకు చెందిన సేవాలాల్ యూత్ సభ్యులు జేసీబీ సహాయంతో మంటలు అదుపులోకి తీసుకోని అర్పారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్యం పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.






సుజాతనగర్ మండల తహశీల్దార్ వనం కృష్ణ ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసిన 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి

## 21వ డివిజన్ లో రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలి.

### 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ , ఫిబ్రవరి 21:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఆ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి తహసీల్దార్ ని కోరారు.

శనివారం సుజాతనగర్ మండల తహశీల్దార్ వనం కృష్ణ ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. 21వ డివిజన్ నుంచి నూతనంగా గెలిచిన కార్పొరేటర్ చింతలపూడి శ్రావణిని తహశీల్దార్ అభినందించారు. అనంతరం 21 వ డివిజన్ పరిధిలో గల రెవెన్యూ సమస్యల పైన చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కార్పొరేటర్ తాసిల్దార్ ని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భర్త చింతలపూడి సాయికుమార్, నర్రా శివరామకృష్ణ, కంచర్ల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి అటవీ రేంజ్ పరిధిలో పులి కదలికల కలకలం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జనసముద్రం న్యూస్ , ఫిబ్రవరి 21:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆళ్లపల్లి అటవీ రేంజ్ పరిధిలో పులి కదలికలు కలకలం రేపుతున్నాయి.

అటవీ శాఖ అధికారులు చింతలగుంపు అటవీ ప్రాంతంలో పులి పాదముద్రలను గుర్తించినట్లు తెలుస్తోంది.

పులి చింతలగుంపు నుంచి లక్ష్మీపురం దిశగా పయనించినట్లు కదలికలు ఉన్నాయని సమాచారం. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు పులి సమాచారం నేపథ్యంలో ఆందోళన చెందుతున్నారు.

అటవీ శాఖ అధికారులు ఆ అటవీ ప్రాంతంలోని ప్రజలుఅప్రమత్తంగాఉండాలని,అటవీప్రాంతంలోనికి కొద్దిరోజుల పాటు వెళ్లరాదని సూచించారు.

పులి ఎవరికైనాకనిపిస్తే తమకు సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులు కోరారు.



చింతలగుంపు అటవీ ప్రాంతంలోపులి పాదముద్రలను గుర్తించిన అటవీశాఖ అధికారులు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులే కీలకం

### జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగమణి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జనసముద్రం న్యూస్ , ఫిబ్రవరి 21:**

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులే కీలకమని జిల్లా విద్యాశాఖఅధికారిణి నాగమణి అన్నారు.

సోమవారం జిల్లాలోని సుజాతనగర్ పి ఎం శ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అనంతరం డీఈవో పాఠశాల పరిసరాలను పరిశీలించి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పలు విషయాలపై అవగాహన కల్పించారు.

అనంతరం ప్రత్యేకించి పదవ తరగతి గదులను, అలాగే చుట్టూ ఉన్న పరిసరాలను, ప్రత్యేకంగా పర్యవేక్షించారు. గాలి, వెలుతురు, త్రాగునీరు, పరిశుభ్రతపై ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా 10 విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి చదువు ఉన్నత శిఖరాలకు ఏ విధంగా చేరుకోవాలనే దానిపై తల్లిదండ్రులకు వివరించారు.



సుజాతనగర్ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో నాగమణి



సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామమూర్తి, పి డి సుధీర్, సీనియర్ ఉపాధ్యాయులు పూర్ణమ్మ, నరసింహారావు, సునీత, జ్యోతి, నాగలక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు: ఎమ్మెల్యే బత్తుల

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 21 / జనసముద్రం న్యూస్ :**

ప్రభుత్వ పథకాల అమలులో మరియు విధి నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని రాజానగరం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు స్పష్టం చేశారు. శనివారం రాజానగరంలో డి.ఆర్.డి.ఎ - సెర్ప్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఏపీఓలపై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని, మహిళాసంఘాలకుఎటువంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పి.ఎం-అజయ్, ఎస్ హెచ్ జి ప్రొఫైల్ అప్‌డేట్స్ వంటి కీలక అంశాలపై అధికారులతో చర్చించారు.

ఈ సమావేశంలో ఏపీఎంలు, సీసీలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వసంత నగర్ కాలనీ వాసులకు త్రాగునీటి కష్టాలు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 21 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల వసంత నగర్ కాలనీలో 2004 సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ద్వారకాతిరుమల గ్రామ శివారులో ఉన్న స్థలాన్ని అభివృద్ధి పరిచి 185 ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగింది. అప్పటి త్రాగునీటి అవసరం దృష్ట్యా ఒక బోరు వేశారు. నాటి నుంచి నేటి వరకు సుమారు 22 సంవత్సరాలు ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పేద ప్రజలకు అధిక సంఖ్యలో ఇళ్ల స్థలాల మంజూరు చేయడంతో నివాసాలు ఏర్పరచుకుని నివసిస్తున్నారు.ప్రస్తుతం సుమారు 550 నివాస గృహాలలో జీవనం సాగిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న ఒక బోరు త్రాగునీరు సరిపోకపోవడం లేదని భవిష్యత్తు దృష్ట్యా మరొక బోరు వేస్తే ఇటువంటి ఇబ్బందులు ఉండదని విన్నవించుకున్నా పట్టించుకోని పాలకులు నేడు ఉన్న



ఒక బోరు నీరు లేకోకుండా పోవడంతో మరొక బోరు వేయాలంటే పది రోజుల పట్టే పరిస్థితి ఏర్పడింది. ట్రాక్టర్ల ట్యాంకులతో నీటి సరఫరా అందించిన ప్రజలకు త్రాగునీరు సరిపోని పరిస్థితి, ఇటీవల కాలంలో బోరుమార్చి బోరు వేయడంతో వర్షాకాలం ఇటువంటి ఇబ్బందులు లేకుండా జరిగింది. ఇన్ని నివాసాలు ఉన్న వసంత నగర కాలనీకి మరొక బోరు వేయించాలని రెండు బోర్లు ఉండాలని ద్వారక తిరుమల వసంత నగర్ కాలనీ




ప్రజలు కోరుకుంటున్నారు.

# యువకుడు ఆత్మహత్య

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్,ఫిబ్రవరి 21:**

అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామం, వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ డ్రైవర్ సున్నం జయంత్ 22 సం,లు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సున్నం జయంత్ మొండికుంట లో ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. కొంతకాలం క్రితం ఒక అమ్మాయిని ప్రేమించగా వారి వివాహానికి పెద్దలు ఒప్పుకోకపోవడంతో మనస్థాపంతో క్షణిక ఆవేశంతోఆత్మహత్యచేసుకున్నట్లుస్థానికులుతెలిపారు విషయం తెలుసుకున్న అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని, ఆత్మహత్యకు గల కారణాలు, స్థానికులను, కుటుంబ సభ్యులను అడిగి, వివరాలు సేకరించారు. జయంత్ మృతికి మరేమైనా కారణాలు ఉన్నాయని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జయంత్ తండ్రి కొంతకాలం క్రితంట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మరణించారు. జయంత్ తల్లి భర్త, కుమారుని వేరువేరు సంఘటనలో కోల్పోవడం బాధాకరమని



స్థానికులు తెలిపారు.




# మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత విఠల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ యువనేత అయిండ్ల గణేష్

**జనసముద్రంన్యూస్,/కోరుట్ల నియోజకవర్గ ప్రతినిధి**

కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ నాయకుడు అయిండ్ల గణేష్ భైంసా గ్రామంలో ముథోల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత విఠల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.



# రెడ్ కలర్ డే ను నిర్వహించిన శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్




**మధిర ఫిబ్రవరి 21 జనసముద్రంన్యూస్, శివ నారాయణ.**

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో 'రెడ్ కలర్ డే'ను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అందరూ రెడ్ కలర్ దుస్తుల్లో స్కూలుకు వచ్చారు.రెడ్ కలర్ ఫ్రూట్స్, వెజిటబుల్స్ అయినా టమాటాలు, ఆపిల్స్, గులాబీలు వంటి వాటితో, 'రెడ్' అనే అక్షర ఆకృతిలో విద్యార్థులు కూర్చొని అద్భుత ఆకర్షణగా నిలిచారు.

స్కూల్ ఉపాధ్యాయులు చిన్నారులకు రెడ్ కలర్ డే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రెడ్ కలర్ శక్తి, ప్రేమ, ఉత్సాహం, ఆరోగ్యాన్ని సూచిస్తుందని. రెడ్ ఫ్రూట్స్ , వెజిటబుల్స్(టమాటా, ఆపిల్ వంటివి) విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్ల శరీరానికి మేలు చేస్తాయని,పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతాయని పిల్లలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ & కరస్పాండెంట్ బి. అంజన్ బాబు,స్కూల్ డైరెక్టర్ సి.హెచ్. చందు, ప్రిన్సిపల్ డి. శ్రీనివాస్ రావు మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ ను సన్మానించిన ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్



**రాయికల్ జనసముద్రంన్యూస్, ప్రతినిధి ఫిబ్రవరి 21**

ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం ఎన్నికైన శుభ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఘనంగా సన్మానించడం జరిగినది ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధి కొరకు నూతన కార్యవర్గం అహర్నిశలు కృషి చేస్తూ మంచి కార్యక్రమాలకు శ్రీ ఆంజనేయ స్వామి అండ దండలు ఉండాలని కోరుకుంటూ వారిని సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కట్కం రవీందర్ గారు వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి సురేష్ భూక్య రాకేష్ నాయక్ కూనరపు మానస భూమేష్ వేముల మౌనిక రాము ఎలిగేటి లతిక అనిల్ పల్లికొండ గంగాధర్ బత్తిని మహేశ్వరి నాగరాజు మచ్చ గంగా లక్ష్మి శేఖర్ పుర్రె శ్రీధర్ కల్లెడ చిన్నధర్మపురి మరియు ఆలయ కమిటీ సభ్యులు నోముల జ్యోతి రాజేందర్ రాయిళ్ల ప్రభాకర్ కల్లెడ రాజు సందెల గణేష్ నాయకులు బత్తిని చిన్న భూమయ్య బాపురపు నరసయ్య కడకుంట్ల నరేష్ బొమ్మకంటి నవీన్ కాటిపెల్లి రామ్ రెడ్డి దువ్వక రాజరెడ్డి బాపూరపు రాజీవ్ బొద్దుల శివకుమార్ వాసం ప్రసాద్ ఆడెపు రాంప్రసాద్ ఆలయ అర్చకులు సతీష్ శర్మ మరియు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

# అల్లీపూర్ రైతు వేదిక వార్డు సభ్యుల ఓరియంటైశన్ శిక్షణ కార్యక్రమం పూర్తి






**రాయికల్ జనసముద్రంన్యూస్, ప్రతినిధి ఫిబ్రవరి 21**

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి హైదరాబాద్ సౌజన్యంతో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఓరియంటైశాను అయిదు రోజుల శిక్షణా కార్యక్రమం అలిపూర్ లో రైతు వేదిక యందు గత అయిదు రోజులపాటు జరుగుతున్న శిక్షణా కార్యక్రమం ఈ రోజు ముగిసింది

ఈ కార్యక్రమానికి హాజరైన శిక్షణా తరగతుల్లో పాల్గొన్న పది గ్రామాల వార్డు సభ్యులు పాల్గొని ఎంతో శ్రద్ధ గా చెప్పిన శిక్షణా నుంచి చాలా నేర్చుకున్న మని హాజరైన వార్డు సభ్యులు అన్నారు

గ్రామ పంచాయతీకి సంబంధించిన చాలా విషయాలు తెలియజేశారు వార్డు సభ్యుల విధి విధానాలు గూర్చి శిక్షణా కార్యక్రమం యందు తెలియజేశారు అని హాజరు అయినా సభ్యులు అన్నారు

ఈ వార్డు సభ్యుల ఓరియంటేషన్ కార్యక్రమంలో రాయికల్ మండల పరిషత్ ఆఫీసర్ సుషమ మేడం వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# 8వ వార్డులో మురికి కాలువలు సమస్యను పరిష్కరించిన రాజారత్నం





**జనసముద్రంన్యూస్,మాచర్ల, ఫిబ్రవరి 21;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 8వ వార్డు లోని మురికి కాలువ పైన పిచ్చి చెట్లు, చెత్తాచెదారం, బురద పేరుకొని పోవటం వల్ల రోడ్డు పైకి మురికి నీరు పారడం జరుగుతుంది.

ఈ సమస్యను గుర్తించిన మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చల్లా రాజారత్నం విషయాన్ని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి తెలుపగా, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణ మున్సిపల్ కమిషనర్ వేణుబాబు వెంటనే సమస్యను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశాలు జారీ చేయటంతో మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేయటం జరిగింది. దీంతోఆవార్డుప్రజలుసమస్యనుపరిష్కరించడాని కి కృషి చేసిన చల్లా రాజారత్నం ను అభినందించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram